
# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ బుధవారం, 26 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 232 పేజీలు 10 వెల : 6/-


## జమిలీపై జేపీసీ గడువు పొడిగింపు



న్యూఢిల్లీ : ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేం దుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. ఈ కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలిరోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మెన్ పిపి చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటుతో ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్టు లోక్‌సభ సెక్రెటరీ జనరల్ సభకు తెలిపారు. వైసీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పిపి చౌదరి నేతృత్వం వహిస్తున్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ రంజన్ గొగోరు, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎపి షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.



25 వేల టీచర్ పోస్టుల

## భర్తీ ఏమైంది?

**విద్యకు అతి తక్కువ నిధులు.. 7.51% నిధులే కేటాయింపు**

**1,913 పాఠశాలల మూత.. తగ్గిన 3.06లక్షల స్టూడెంట్స్**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'నాడు పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌రెడ్డి 25 వేల టీచర్ పోస్టుల ఖాళీగా ఉన్నాయని ఆనాడు ట్వీట్ చేశారు. మరి అధికారంలోకి వచ్చాక 11 వేల ఉద్యోగాలనే భర్తీచేశారు. అంటే 25 వేల టీచర్ పోస్టులు ఇస్తామన్న మాట తప్పారు' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యాశాఖ పట్ల నిర్లక్ష్యం బట్టబయలైందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో విద్యాశాఖకే అతి తక్కువ నిధులు కేటాయించార ని, కేవలం 7.51% నిధులే కేటాయించారని విమర్శించారు. సర్వశిక్ష అభియాన్‌లో రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద రూ.160 కోట్లు చెల్లించకపోవ డం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన రూ.250 కోట్ల నిధులు (60%)ఆగిపోయాయని తెలిపారు. సీఎం రేవంత్‌వద్దే విద్యాశాఖ ఉన్నదని, కేంద్రం నిధులు జమ చేయకపోతే మరి వై ఫల్యం ఎవరిదని ప్రశ్నించారు. 1913 పాఠశాలలు జీరో ఎన్‌రోల్‌మెంట్ పేరు తో మూసివేశారని, 400 పాఠశాలల్లో రేషనలైజేషన్ అని టీచర్లందరినీ వేరే ప్రాంతాలకు తరలించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాఠశాలల్లో 3,60,000 మంది విద్యార్థులు తగ్గారని తెలిపారు. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు.

## కేబినెట్ విస్తరణ..
## 3న ముహూర్తం!

**అధిష్టానం గ్రీన్ సిగ్నల్ తరువాయి**

**15 నెలల తర్వాత కొలిక్కొచ్చిన కూర్పు**

**మంత్రివర్గ విస్తరణపై వీడనున్న ఉత్కంఠ**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఇన్నాళ్లూ ఊరిస్తూ వచ్చిన రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ ఓ కొలిక్కొచ్చింది. అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే.. అన్నీ కుదిరితే వచ్చే నెల మూడో తేదీనే కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారని విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో అక్కడి నుంచి ఆదేశాలు రాగానే%ా%సంబంధిత జాబితాను విడుదల చేయనున్నారు. ఈ మేరకు సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు ఆ పార్టీ హైకమాండ్ సూచించింది. కాగా ఇటీవల నిర్వహించిన ఏఐసీసీ భేటీలో క్యాబినెట్ విస్తరణకు సంబంధించి పెద్ద కసరత్తే జరిగినట్టు సమాచారం. ప్రస్తుతమున్న ఆరు బెర్తులను నింపాలా? లేక నాలుగే నింపాలా అనే అంశంపై తర్జన భర్జనలు జరిగినట్టు వినికిడి.



మరోవైపు ప్రస్తుతమున్న మంత్రుల్లో ఇద్దరిని తొలగించి, వారి స్థానంలో కొత్త వారికి అవకాశమిస్తే ఎలా ఉంటుందనే చర్చ కూడా జరిగింది. అయితే ఇప్పటికిప్పుడు ఉన్న మంత్రుల్లోంచి ఇద్దరిని తొలగిస్తే, లేనిపోని సమస్యలు ఎదురయ్యే అవకాశముందని అధిష్టానం

మిగతా 10లో..

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్




## 'నాకే వినబుద్ధికావట్లేదు'
## స్పీకర్ అనడం బాధాకరం



- ఆ వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకోండి
- రికార్డుల నుంచి తొలగించండి
- స్పీకర్‌ను కోరిన బీఆర్ఎస్ సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తన మాటలు వినబుద్ధి కావట్లేదని సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారనీ, అలా అనటం తనకు బాధ కలిగించిందని బీఆర్ఎస్ సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ మాటల్ని ఉపసంహరించుకోవాలనీ, రికార్డుల నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తాను ఆ సభ్యురాలిని ఉద్దేశించి మాట్లాడలేదనీ, రన్నింగ్ కామెంట్ చేస్తున్న సభ్యుల్ని ఉద్దేశించి అన్నానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. అయినా, ఆ మాటలు ఆమెను బాధ కలిగించాయనుకుంటే ఉప సంహరించుకుంటున్నాననీ, రికార్డుల నుంచి తొలగిస్తామని ప్రకటించారు. మంగళవారం శాసనసభలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే సునీతా లక్ష్మారెడ్డి లేచి బాధతో మాట్లాడారు. "సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంది. నిన్న రాత్రి సభలో మీరు నన్ను ఉద్దేశించి అన్న మాటలు చాలా

మిగతా 10లో..

## నిర్ణయం స్పీకర్‌దే

- ఎంఎల్‌ఎల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- గతంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్న
- పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తి అయిందంటూ దెప్పి పొడుపు
- తదుపరి విచారణ ఏప్రిల్ 2 వ తేదీకి వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంలో స్పీకర్ నిర్ణయాన్ని కాదని ముందుకు వెళ్లలేమంటూ సుప్రీంకోర్టు ధర్మాస నం స్పష్టం చేసింది. ఈ అంశంలో ఉన్నత ధర్మాసనాల తీర్పులను మేము ఎలా తిరిగి రాయగలం? అని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తెలంగాణలో బీఆర్ఎ స్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయించడం పై అనర్హత వేటు వేయాలని దాఖలైన పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు లో జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం %-% విచారణ చేపట్టింది. తదుపరి



విచారణను ఏప్రిల్ 2 వ తేదికి వాయిదా వేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు. ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదన్నారు. నోటీసు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ తరఫున లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడారని, ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని చెప్పారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులపై ఏం చేస్తారో నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయాలని హైకోర్టు ఆదేశించిందని తెలిపారు. అయినప్పటికీ పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇవ్వలేదన్నారు. ఈ అంశం పై సుప్రీంకోర్టు ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే వారికి నోటీసు ఇచ్చారని పేర్కొన్నారు. దీనిపై 3

మిగతా 10లో..

TIMES OF VARTHA (26-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/26/2025 8:39 AM Page 2



## బయటపడ్డ శ్రీ రాములోరి విగ్రహాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కల్లడి గ్రామంలో శ్రీ రాములోరి విగ్రహాలు బయట పడ్డాయి. కల్లెడి గ్రామ విడిసి పదవి కాలం ఈ ఉగాదికి ముగి యానుండగా ఈ విషయమై విడిసి సభ్యులు, వీరి పదవి కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఎంత వరకు వచ్చినవి, ఇంకేమైనా మనులు మిగిలి యున్నయా, అనే దానిపై చర్చించు కోవటాని, స్థానిక గ్రామ సబస్టేషన్ ప్రక్కన సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. అక్కడ కూర్చోవటానికి చెట్టు ఆకులను సుబ్రపరచగా, ఒక చిన్న చెట్టువేరును తొలిగించే సమయంలో, ఆచోట వేరును అనుకొని శ్రీ సీతా రామాంజనేయ విగ్రహాలు బయట పడ్డాయని ప్రస్తుత విడిసి అధ్యక్షులు నగేష్ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి గ్రామ పూజారి చేత పూజలు చేయించారు. ఈ ఉగాది పార్వదినానికి శ్రీ రాముడే వచ్చి ఇలాదర్శనమిచ్చారని పలువురు చర్చించుకున్నారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న స్కూళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో సుమారు 15 స్కూల్స్ ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఏ జిల్లా కార్యదర్శి జ్వాల ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో మండల విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఏఐఎస్ఏ విద్యార్థి సంఘంగా జిల్లా విద్యాధికారిని కలిసి 15 అనుమతులు లేని స్కూల్లో లిస్టు డీఈఓ అందజేశారు. మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశిస్తానని డీఈవో తెలిపినట్లు చెప్పారు. అనుమతుల్లేని విద్యాసంస్థల వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు నష్టపోతున్నారని, తక్షణమే స్పందించి వాటిపై చర్యలు తీసుకోవాలని ఐసా జిల్లా ప్రధాన కార్యదర్శి జ్వాల కోరారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖగా అనుమతులు లేని లిస్టు మొత్తం ఒకసారి పత్రిక ప్రకటన ఇస్తే బాగుంటుందని, దీనివల్ల పరిమిషన్ ఉన్న స్కూల్ లు ఎన్ని, పర్మిషన్ లేని స్కూల్ లేవో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన వస్తుందని ఆమె డీఈఓ ను కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో సినీ ప్రముఖులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి లోగల ఇందూరు తిరుమల ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో సినీ ప్రముఖులు పాల్గొన్నారు. మంగళవారం 6వ రోజు యాగం మహా పూర్ణాహుతి, చక్రస్నానం, పుష్పయాగం నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ దాసు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రవచనాలు చేశారు. ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ దర్శకులు అనిల్ రావిపూడి, ఛాయాగ్రాహకుడు సమీర్ రెడ్డి, సినీ హీరోలు ఆర్. నారాయణ మూర్తి, ఆశిష్ తదితరులు హాజరయ్యారు.

## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర నాయకులు తోట రాజశేఖర్ కోరారు. ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ రమేష్ ఈనెల 31న ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ మేరకు మంగళవారం జడ్పీ పాఠశాలలో ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమంతో పాటు ప్రధానోపాధ్యాయులు రమేష్ దంపతులకు షష్ఠిపూర్తి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర నాయకులు తోటరాజశేఖర్, ఎడపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు సాయిరెడ్డిలు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దేది టీచర్లేనని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నా టీచర్లే ముఖ్య కారణమని అన్నారు. ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొంటూ బాధ్యయుతంగా పని చేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ పాఠశాలను ఆదర్శంగా దిద్దుతున్నారని వారు పేర్కొన్నారు. సమాజంలో టీచర్లకు ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉందని వారు పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ 5 సంవత్సరాలనుండి పాఠశాలలో పనిచేసి మంచి పేరును సంపాదించారని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా ఆయన ఇక శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా గడపాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ ను పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిఆర్టియు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు అబ్దుల్ వాహెబ్ భారీ, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్, గ్రామపెద్దలు, పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు

### సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఆర్థిక పరిపుష్టి సాధించాలి
### మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి హితవు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





యాసంగి సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని మాజీ మంత్రి, సీనియర్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జిల్లాలో 670 కొనుగోలు కేంద్రాలకు గాను, వాటిలో మహిళా సంఘాలకు కనీసం 200 పైచిలుకు కేంద్రాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొని ధాన్యం సేకరణ, కొనుగోలు కేంద్రాల నిర్వహణపై మహిళా సంఘాలకు కీలక సూచనలు చేశారు. మహిళా సాధికారతకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థిని, విద్యార్థులు యూనిఫామ్ లు కుట్టే బాధ్యతలను, ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు వంటి సుమారు 14 రకాల పనులను ప్రభుత్వం మహిళలకు కేటాయిస్తూ, వారి అభ్యున్నతికి ఇతోధికంగా కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగానే ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా జిల్లాలోని మహిళా సంఘాలు మరింత ఆర్థిక ప్రగతిని సాధించాలనే ఆకాంక్షతో సాధ్యమైనంత మేరకు ఎక్కువ సంఖ్యలో కేంద్రాలను కేటాయించాలని నిర్ణయించామని తెలిపారు. గత సీజన్ లో ఐకెపి మహిళా సంఘాల ద్వారా జిల్లాలో కేవలం 50 కేంద్రాలు మాత్రమే నిర్వహించబడ్డాయని, ప్రస్తుత సీజన్ లో ఇప్పటికే 110 కేంద్రాల నిర్వహణ కోసం ఎస్.హెచ్.జి గ్రూపులను గుర్తించడం జరిగిందని వివరించారు. వీటి సంఖ్యను కనీసం 200 పైబడి పెంచాలని, తద్వారా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా కమీషన్ రూపేణా సుమారు 5 కోట్ల రూపాయల వరకు లాభాలు ఆర్జించగలుగుతారని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు. కొత్తగా కొనుగోలు కేంద్రాలు కేటాయించబడిన మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం సేకరణ, కేంద్రాల నిర్వహణపై సహకార సంఘాల బాధ్యులు, సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా కొనసాగేలా చూడాలని, ఎవరైనా లేనిపోని ఇబ్బందులు కల్పించేందుకు ప్రయత్నిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం పెద్ద మొత్తంలో అందిస్తున్న వడ్డీ లేని రుణాలను ఇతర సాధారణ అవసరాలకు బదలాయించకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహించి ఆర్థిక సాధికారత దిశగా ముందుకెళ్లాలని ఉద్బోధించారు. పిల్లలకు విద్య కోసం ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయల ఫీజులు చెల్లిస్తూ అనేక మంది ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందిస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున మహిళలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించాలని, తద్వారా ఫీజుల పేరిట ఆర్థికపరమైన భారం నుండి ఉపశమనం పొందవచ్చని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మెప్మా పీ.డీ రాజేందర్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం

### సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




వాస్తవాలను ప్రజలకు చెప్పేందుకే జై బాపు, జై భీం, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం చేపట్టినట్లు సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, నూడ చైర్మన్ కేశ వేణు అధ్యక్షతన అర్బన్ నియోజకవర్గ జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమ సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా అర్బన్ నియోజకవర్గ కార్యక్రమ ఇన్చార్జి, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రతినిధి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని సత్యనారాయణ పిలుపునిచ్చారు.

జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు ఎంత పని చేస్తున్నారు అనేది పరిశీలించడానికి నన్ను ఇన్చార్జిగా నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గంలో నియమించడం జరిగిందని, కావున కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ప్రతిదీ పరిశీలించి అధిష్టానానికి నివేదిక ఇవ్వడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు పని చేయాలని, కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డీ రాజారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, అబ్దుల్ ఏజజ్, బొబ్బిలి రామకృష్ణ, తంబకు చంద్రకళ, పోల ఉష, విజయలక్ష్మి, అంతరెడ్డి విజయ్ పాల్ రెడ్డి, వినయ్, యెండల కిషన్, జియా, నరేందర్ గౌడ్, లవంగ ప్రమోద్, సంగెం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న డెలివరీ, మ్యారేజ్, సహజ ప్రాణాలకు సంబంధించిన క్లైముల సమస్యలను పరిష్కరించాలని వై. ఓమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఏసీఎల్ శ్రావణికి అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ కార్మిక శాఖలో నెలల తరబడి పేరుకుపోయిన డెలివరీ, మ్యారేజ్, డెత్ లకు సంబంధించి క్లైమ్ ల సమస్యలను పరిష్కరించి భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణాలకు సంబంధించి ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను ఆయా మండలాల తహసీల్దార్ లు మీ సేవ లో ఆన్లైన్లో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. మ్యాన్యువల్ గా మాత్రమే ఇస్తున్నారు కాబట్టి మ్యానువల్ గా ఇస్తున్న ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా డెలివరీ, మ్యారేజ్, డెత్ లకు సంబంధించిన వారికి లేబర్ కార్డు రిజిస్ట్రేషన్ రసీదు, రెన్యువల్ రసీదులు తప్పనిసరిగా ఉండాలని చెప్పడం మూలంగా కార్మికులు ఆర్థిక లబ్ధి పొందే అవకాశం కోల్పోతారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు దుబాస్ రాములు మాట్లాడుతూ ప్రజా పాలనా ప్రభుత్వంలో భవన నిర్మాణ రంగాల కార్మికులు ఇన్ని సమస్యలు ఎదుర్కోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చదువు లేని నిర్మాణ కార్మికులను కార్మిక శాఖ అధికారులు మానవత దృక్పథంతో ఆలోచించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన తెలిపారు. అలాగే కామారెడ్డి ఏ సి ఎల్ డెలివరీ, మ్యారేజ్ లకు సంబంధించిన క్లైయిమ్ లకు ఒరిజినల్ పేపర్లు తీసుకోవడం వలన కార్మికులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొనే సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించగలరని కోరుతున్నామన్నారు. న్యాక్ ఆధ్వర్యంలో కోటగిరి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు శిక్షణ పొంది 7 నెలలు గడుస్తున్నా నేటి వరకు కార్మికుల ఖాతాకు డబ్బులు జమ కాలేదని ఆయన తెలిపారు. శిక్షణ పొందిన కార్మికులకు వెంటనే డబ్బులు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంబంధించి డెలివరీ మ్యారేజ్ డేత్లకు సంబంధించి చిన్న చిన్న కారణాలతో సెండ్ బ్యాక్ చేయడం వలన కార్మికులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో లేబర్ కార్డు కొరకు మీ సేవలో ఆన్లైన్ చేసిన వారికి కార్డులు డిలీట్ అయిన వారందరూ సంబంధిత లేబర్ ఆఫీసులో మరొక్కసారి తంబు పెట్టిన వారికి మీ సేవలో లేబర్ కార్డులు వస్తలేవు ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏ విటల్ గౌడ్, నల్ల గంగాధర్, ఓల్లెపు గంగాధర్, సోమ వీరేశం, గంపల హనుమాన్లు, శావలం నారాయణ, కప్ప నగేష్, శ్రీనివాస్, చాకలి గంగాధర్, కప్ప సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా తరపున బాలల సంరక్షణ సంక్షేమ శాఖకు ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బాలల సంరక్షణ సంక్షేమ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా కార్యదర్శి సుజాత అన్నారు. ఈ సందర్భంగా నాందేవాడ లోని ఐద్వా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుజాత మాట్లాడుతూ.. ఇటీవల తల్లి విజయమ్మను కూతురు హత్య చేసిన కేసులో వారి పిల్లలు రోడ్డున పడ్డారని, అలాంటి వారిని అక్కున చేర్చుకుని భద్రత, రక్షణ కల్పిస్తున్న సందర్భంగా బాలల సంరక్షణ సంక్షేమ శాఖ బాధ్యత వహించడం పట్ల ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నాగారం లోని 300 క్వార్టర్స్ తరపున బాలల సంరక్షణ శాఖ వారికి బస్తీ వాసుల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. రోజురోజుకీ చిన్న పిల్లలపై హింసలు పెరుగుతా ఉన్నాయని, చిన్న పిల్లల్ని కొట్టి రోడ్డున పడేస్తున్న సంఘటనలు ఎన్నో మన దృష్టికి వస్తున్నాయన్నారు. తల్లితండ్రులను కొడుకులు కోడళ్లు రోడ్లపై వదిలేస్తున్న పరిస్థితి బాధాకరం అన్నారు. వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఐద్వా దృష్టికి వచ్చిన వారిని మా వంతుగా మేము సహకరిస్తామన్నారు. ప్రభుత్వం కూడా ప్రత్యేకమైన దృష్టి పెడితే బాగుంటుందని ఐద్వా మహిళా సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వనజ, మాధవి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-03-2025


# నిజామాబాద్‌లో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

**పాల్గొన్న 100మంది భక్తులు, 4 భజన మండలీలు**

**రామకోటి రామరాజు కృషికి సన్మానించిన భక్త బృదాలు**

**భద్రాచల రామయ్యకు భక్తితో తలంబ్రాలు అందజేత**

**ఎన్ని జన్మల పుణ్యమో అని ఆనందాన్ని వ్యక్తం చేసిన భక్తులు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుంచి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా మంగళవారం నిజామాబాద్ నగరం లోని కొటగల్లిలో గల జైర్ కోట్ హనుమాన్ మందిరంలో వందకు పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. మైసమ్మ భజన మండలి, జైర్ కోట్ భజన మండలి, మల్లికార్జున భజన మండలి, విజయగణపతి భజన మండలి పాల్గొని 4గంటల పాటు భజనను ఆలపించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గాంధారిలో శ్రీజ్రగదాంబ మాత,శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళాలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ జగదాంబ మాత మరియు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుడు హెమ్ సింగ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ధన్ సింగ్ తాండకు చెందిన కోలా గబ్బర్ సింగ్,అదే గ్రామానికి చెందిన జగ్మాల్ నాయక్ తాండ పెద్ద నాయకులు,కారోబార్, ధన్ సింగ్ తాండ ప్రజలు అందరు కలిసి విరాళంగా 42000/-రూపాయలు అందించారని తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు ధన్ సింగ్ తాండ ప్రజల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## సువిధ వికాస్ ట్రస్ట్ వారిచే నామవరం విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా చింతకాని మండలం నామవరం ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పదిమంది తల్లి కానీ తండ్రి గానీ లేని అనాథ విద్యార్థులకు సువిద ఇంటర్నేషనల్ ట్రస్ట్ అమెరికాకు అనుబంధంగా నడుస్తున్న వైరా మండలం అష్ణగుర్తి గ్రామానికి చెందిన"సువిధ వికాస్ ట్రస్ట్"వారిచే సైకిళ్ల పంపిణీ నామవరం ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, మండల విద్యాధికారి వీరపనేని శ్రీనివాసరావు, ట్రస్ట్ బాధ్యులు అమరనేని మన్మథరావు,వేంసాని వెంకటి చేతుల మీదుగా జరిగింది.జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ దాతలకు ధన్యవాదములు తెలియజేస్తూ విద్యార్థులు అందరు మంచి క్రమశిక్షణ కలిగి యుండి బాగా చదువుకోవాలని కోరుతూ జిల్లా లోనే నామవరం గ్రామ పాఠశాల కు ప్రత్యేక గుర్తింపు తీసుకొని వచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించాలని కోరారు.ఈ సందర్భం గా ట్రస్ట్ ప్రధాన బాధ్యులు మన్మధారావు మాట్లాడుతూ బీద విద్యార్థులు చదువులు సాఫీ గా కొనసాగడానికి సువిధ ట్రస్ ఉపకార వేతనాలు,లాప్టాప్ లు,బీద మహిళలకు కుట్టు మిషన్లు అందించడమే కాక రైతులకు పనిముట్లు,పచ్చదనం పెంచడానికి మొక్కలు పంపిణీ చేస్తూ, అనాథ విద్యార్థులకు నామవరంలో ఉన్నత పాఠశాలలో పది మంది అనాథ విద్యార్థులకు సైకిళ్ళు అందజేసి నట్లు తెలిపారు. అమ్మా ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీమతి బొల్లికొండ మంగమ్మ ,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అనిత ,ఉపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు, ఉమా మహేశ్వర రావు, సురేష్,నాగమణి, హసీనా , సమ్మయ్య పాల్గొన్నారు. చిరంజీవులు, కృష్ణ భాస్కర్,కుసుమ ప్రియ,స్వాతి,ప్రీతిక,శిరీష, ఉదయ్ కుమార్, విజయ రాజ్, మోక్షిత,వెంకటేష్ మరియు స్రవంతి లకు సైకిళ్ళు అందజేశారు.ఇది చాలా మంచి కార్యక్రమం. సువిధ వికాస్ ట్రస్ట్ ద్వారా అనాథ విద్యార్థులకు సైకిళ్లను అందజేయడం అనేక రకాలుగా ప్రయోజనకరం. ఇది విద్యార్థుల దూరప్రయాణ భారం తగ్గించడంతో పాటు, వారికి ప్రోత్సాహాన్ని కూడా ఇస్తుంది.జిల్లా విద్యాధికారులు, ట్రస్ట్ ప్రతినిధులు,ఉపాధ్యాయుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తుంది. ముఖ్యంగా నామవరం పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు రావడం, పదవ తరగతి ఫలి తాల్లో నూరు శాతం సాధించాలని ఆకాంక్షించడం విద్యా ప్రమాణాలను పెంచే లక్ష్యాన్ని సూచి స్తోంది.సువిధ ట్రస్ట్ కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా, రైతులకు పనిముట్లు, మహి ళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభి నంద నీయం.ఈ విధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సేవ చేస్తుండటం ప్రశంసించ దగిన విషయం.ఈ మంచి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేసినారు.

## రంజాన్ పర్వదినం సందర్బంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రంజాన్ పర్వదినం సందర్బంగా మంగళవారం బోనకల్ మండల కేంద్రం లోని కొత్త మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 400 మంది పేద ముస్లిం కుటుంబాలకు తోఫా(పండుగ సామాగ్రి)పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్, మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా లు మాట్లాడుతూ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడు తున్నామని ,ప్రభుత్వం కూడా ముస్లింల సంక్షేమం పట్ల, అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించి బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ. నెల 28వ తారీకు న మండల కేంద్రం లోని రైతు వేదికలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్ని గ్రామాల ముస్లిం సోదరులు , మండల అధికారులు అన్ని పార్టీల మండల ప్రతినిధులు పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సెంట్రల్ కమిటీ ప్రధాన కార్యదర్శి గౌసుద్దీన్ మాట్లా డుతూ ముస్లిం ఐక్య సంఘం యొక్క లక్ష్యాలను, ఆశయాలను వివరించారు.ఈ కార్య క్రమంలో ముస్లిం ఐక్య సంఘం గౌరవ సభ్యులు జానీ పాషా,సెంట్రల్ కమిటీ సభ్యులు జానీ మియా,మండల ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా,ఉపాధ్యక్షులు,బోనకల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మీరా సాహెబ్,కమిటీ సభ్యులు రఫీ,దస్తగిరి,బాబు,రంజాన్,షరీఫ్ పాల్గొన్నారు.

# ఇలలో మరో వైకుంఠం ఇందూరు తిరుమల





**అంగరంగ వైభవంగ ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు**

**6వ రోజు యాగం మహా పూర్ణాహుతి, చక్ర స్నానం, శ్రీపుష్ప యాగం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఇందూరు తిరుమల పుణ్యక్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు ఇలలో మరో వైకుంఠంలా ఉందని శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి, ఆచార్య గంగోత్రి రామానుజ దాసు స్వామి అన్నారు. ఇందూరు తిరుమల 11వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు యాగశాలలో మహా పూర్ణాహుతి అనంతరం భక్తులను ఉద్దేశించి దేవనాథ జియర్ స్వామి వారు, ఆచార్య గంగోత్రి రామానుజదాస్ స్వామి వారు ప్రవచనాలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో 6వ రోజు "మహా పూర్ణాహుతి" అనంతరం స్వామి వారికి చక్ర స్నానం కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ పుష్కరిణిలో స్వామివారికి చక్ర స్నాన కార్యక్రమాన్ని దేవనాథ జియర్ స్వామి వారు, గంగోత్రి స్వామి వారు వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. సాయంత్రం వేలాది పువ్వులతో శ్రీపుష్ప యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దేవనాథ జియర్ స్వామి వారు, ఆచార్య గంగోత్రి రామానుజ దాస్ స్వామి వారు ప్రవచించారు. మనుషులు సదా భగవంతునికి కృతజ్ఞాతపూర్వకంగా ఉండాలని అన్నారు. భగవంతుడు లోక కార్యం మనుషుల ద్వారా చేస్తారు అని అన్నారు. భగవంతుడి కృప వల్లనే మనిషి గొప్పగా ఎదుగుతాడు అని అన్నారు. భగవంతుడు లోక కార్యానికి మనుషులను ఎంచుకుంటాడని అన్నారు. భగవంతుడు మనల్ని ఎంచుకునేందుకు అర్హత సాధించాలని అన్నారు. మనిషి లోపల భూత దయ ప్రకృతి పట్ల ప్రేమ దేశ భక్తి ఉండాలి అన్నారు. భగవంతుడు అన్ని కార్యాలను మనుషుల ద్వారానే చేస్తారు కాబట్టి ఆ మనిషి మనమే ఎందుకు కావద్దు అనే తపన ఉండాలన్నారు. కలి యుగంలో హరి నామమే మోక్ష మార్గం కాబట్టి ప్రతి క్షణం హరి నామం జపిస్తూ ఉండాలని సూచించారు. మనిషి తాను మోక్ష మార్గాన్ని అనుసరిస్తు సాటి మనిషికి కూడా మోక్ష మార్గాన్ని చూపెట్టాలని ఉద్బోధించారు. చక్ర స్నానం, పుష్పయాగం కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రముఖ నిర్మాత దేవనాథ జియర్ స్వామి, గంగోత్రి రామానుజ జియర్ స్వామి, ఆలయ ధర్మకర్తలు నర్సింహ్మా రెడ్డి దంపతులు, దిల్ రాజు దంపతులు శిరీష్ రెడ్డి దంపతులు, విజయసింహా రెడ్డి దంపతులు, హరీష్ దంపతులు, సుధర్షన్ రెడ్డి దంపతులు, గంగాధర్, నర్సారెడ్డి, నరాల సుధాకర్, ప్రసాద్, రమేష్ భాస్కర్, పృథ్వీ, నరేందర్, రాజేశ్వర్, సాయిలు, గంగా రెడ్డి, సురేష్, రవి, భూం రెడ్డి, యాజ్ఞాచార్యులు శిఖామణి శర్మ, సత్యన్నారాయణ ఆచార్యులు, శ్రీకరాచార్యులు రోహిత్ కుమారాచార్యా విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ నాయకుల అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు చింతకాని మండల అధ్యక్షుడు కొండా గోపి ఆధ్వర్యంలో వందనం గ్రామంలో బిజెపి కార్యకర్త షేక్ సిద్దు మియా ఇంటివద్ద ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి దృష్టి కోణం భారతదేశంలో ఏకకాలిక ఎన్నికల సంస్కరణ కార్యశాల కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్.ఈ సందర్భంగా వారు ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని, మండలాల వారిగా పోలింగ్ బూతుల వారిగా ప్రజలకు తెలియజేయాలి .ఈ కార్య క్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదుల వీరభద్ర గారు ఖమ్మం జిల్లా కార్య వర్గ సభ్యులు అనగానే రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, సిద్దు మీయ, మాజీ సర్పంచ్ కోరిపల్లి శీను, గోదా మంగయ్య, సికిందర్, తాతారావు ,సురేష్ ,పులి, ప్రవీణ్, బీజేవైఎం ప్రధాన కార్య దర్శి సత్తెనపల్లి గోపి, నారపోగు నరసింహారావు, రామ కోటయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు చేతుల మీదగా ప్రశంస పత్రం

**అందుకుంటున్న సాంస్కృతిక సారధి**

**సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడం కొరకు భూగర్భ జలాల పెంపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కల్పించినందుకు గాను జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) పి. రాంబాబు గారి చేతుల మీదుగా ప్రశాంత పత్రం అందుకుంటున్న సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో డి ఆ ర్ డి ఏ పీడీ అప్పారావు. ఎంపిడిఓ గోపి. ఎంఇఓ. బాలు నాయక్. పంచాయతి రాజ్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి బి.చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు పారిశుధ్య పనులను నిర్వహించారు. మంచినీటి ట్యాంకుల్లో బ్లీచింగ్ చల్లడంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త- సదాశివనగర్

సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకుని కళాశాలను వీడుతున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.విద్యార్థులు కాలేజీతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థులు కళాశాలకు ఆస్తి లాంటి వారని, కళాశాల పేరును నిలబెట్టేవారని తెలిపారు. విద్యార్థులు ప్రతికూలతలను అనుకూలతలుగా మలచుకొని లక్ష్యం దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సీ హెచ్. మీన, డి. శ్రావణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-03-2025
4

# అట్టహాసంగా రోటరీ డిస్ట్రిక్ట్ 3150 వార్షిక సదస్సు

### స్టేట్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా

### గోల్డ్ మెడల్ అందుకున్న రోటేరియన్లు

### రోటరీ క్లబ్ నిజామాబాద్ నుంచి పాల్గొన్న

### 35 మంది సభ్యులు





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ హాల్ లో రోటరీ జిల్లా 3150 గవర్నర్ శరత్ చౌదరి ఆధ్వర్యంలో జిల్లా వార్షిక సదస్సు జరిగిందని రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షుడు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ క్లబ్ నుంచి 35 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గవర్నర్ శరత్ చౌదరి వివరించారు. రోటరీ ఇంటర్నేషనల్ ప్రపంచంలోని అతిపెద్ద సేవా సంస్థలలో ఒకటని, రోటరీ స్వయం ప్రకటిత లక్ష్యం ఇతరులకు సేవ అందించడం, సమగ్రతను అన్నారు.రోటరీ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ అనేది రోటరీ జిల్లాలో నిర్వహించబడే వార్షిక కార్యక్రమమని, ఇది రోటరీ సభ్యులను నెట్‌వర్క్‌కు ఒకచోట చేర్చి, విజయాలను జరుపుకోవడం, రోటరీ, జిల్లా కార్యకలాపాల గురించి తెలుసుకోవడం, ఫెలోషిప్‌ను పెంపొందించడం, సేవలో ఎక్కువ పాల్గొనడాన్ని ప్రేరేపించడం వంటి అంశాలు ఉంటాయన్నారు. జిల్లాలోని వివిధ క్లబ్‌ల నుంచి రోటేరియన్లు ఒకరితో ఒకరు అనుసంధానం అవ్వడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. అభ్యాసం, ప్రేరణ ద్వారా రోటరీ అంతర్జాతీయ, జిల్లా కార్యకలాపాలపై నవీకరణలతో సహా వివిధ రోటరీ అంశాలపై స్పీకర్లు, వర్క్‌షాప్‌లు, చర్చలను కలిగి ఉంటుందని వివరించారు.గుర్తింపు, వేడుకతో క్లబ్‌లు, రోటేరియన్లు, మొత్తం జిల్లా విజయాలను గుర్తిస్తుందన్నారు. అదేవిధంగా దృష్టి, ప్రేరణల చే సేవ, సమాజ నాయకత్వంలో మరింత పాల్గొనడానికి రోటేరియన్లను ప్రేరేపిస్తుందన్నారు. రోటరీని ప్రోత్సహించడం అనేది ప్రపంచంలో రోటరీ ప్రభావం, వ్యాప్తిని ప్రదర్శిస్తుందని తెలిపారు.బహుళ - రోజుల కార్యక్రమం రెండు రోజులు ఈ కాన్ఫరెన్స్ సాగినదని, కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారనీ తెలిపారు. ప్రేరణాత్మక ప్రసంగాలతో ఈ జిల్లా వార్షిక సదస్సు ఆసక్తికరంగా కొనసాగింది.వీరితో పాటు ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత శ్యాం కాసర్ల, అహ్లాదకరమైన సాయంకాలన్నీ వార్షిక సదస్సుకు పాల్గొన్న రోటరీ సభ్యులు ఉత్సాహంగా ప్రముఖ తెలుగు సినీ గాయకుడు, మిర్యాల రామ్ బృందం ఏర్పాటు చేసిన సంగీత గానలహరి ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని పాల్గొన్న సభ్యులంతా తమ ఆనంద క్షణాల అనుభవాన్ని పంచుకున్నారు. ఈ వార్షిక సదస్సులో రోటరీ జిల్లా 3150 పరిధిలో 25 సంవత్సరాలకు పైగా సేవ చేస్తున్న రొటేరి యన్లకు బంగారు పతకంతో సత్కరించారు. నిజామాబాద్ క్లబ్ తరఫున ఆరుగురు సభ్యులు.ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమానికి రోటరీ అంతర్జాతీయ ప్రతినిధి డానియల్, వీరితోపాటు రాష్ట్రాల నుంచి ప్రముఖులు హాజరైనట్లు చెప్పారు. ఈ వార్షిక సదస్సుకు నిజామాబాద్ క్లబ్ గంగారెడ్డి, పి.డి.జి గౌతమ్, డాక్టర్ పి. బి. కృష్ణమూర్తి, డి. నరసింహారెడ్డి, ఎల్. గోపాల్ రెడ్డి, ఆకుల అశోక్, చిలక ప్రకాష్, జ్ఞాన ప్రకాష్, బాస ప్రకాష్, జితేంద్ర మలాని, దర్శన్ సింగ్ సోఖీ, రావులపల్లి జగదీశ్వర్ రావు, రాజు కుమార్ సుబేదార్, శ్యామ్ సుందర్ అగర్వాల్, గోపాల్ సోని, కమల్ ఇనాని, శ్రీకాంత్ జవహర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సింగారం తండ ఎండిన పొలాల్లో గిరిజన రైతుల నిరసన

### తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలం లోని సింగారం తండ జీపీ ని కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ గ్రామంగా గుర్తించి రెండు నెలలు అవుతున్న ఒక్క రేషన్ కార్డు కూడా ఇంతవరకు ఇవ్వలేదు.. ఎంతోమంది ఏరు పడ్డ కుటుంబ సభ్యులు తమ ఉమ్మడి కుటుంబ కార్డు నుండి పేర్లను తొలగించుకొని కొత్త రేషన్ కార్డు వస్తదనే ఆశ తో ఎదిరి చుస్తే నిరాశ ఎదురైందని అన్నారు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు వల్ల కాలువల్లో సరిగా నీరు చివరిదాకా రాకపోవడం వలన ఎకరాలకొద్ది యాసంగి పంట ఎండి పోయి రైతులు దిక్కు తోచని స్థితి లో ఉన్నారని అన్నారు.. ఎన్నికల ముందు మహిళలకు. వృద్దులకు. నిరుద్యోగులకు. ఉద్యోగులకు. కార్మికులకు ఇచ్చిన ఏఒక్క మాటను కూడా ప్రభుత్వం అమలు చేయక పోను అడిగిన ప్రతిపక్ష ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు.. రైతులకు పూర్తిగా రుణ మాఫీ చేసామని చెప్పిన మాటను విన్న రైతులందరు నవ్వుకొంటున్నారని.. ఇలాంటికాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సర్పంచ్. ఎంపీటీసీ. జడ్పీటీసీ, ఎన్నికల్లో తగు విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మ శంకర్నాయక్. స్థానిక నాయకులు చెన్ను నాయక్. నాగు నాయక్. రమేష్ నాయక్..గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో కంటి వైద్య శిబిరం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రం లో మంగళ వారం రోజు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం లో కంటి వైద్య శిబిరం నిర్వ హించి నట్లు ఆఫీసర్ హరికృష్ణ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ. కంటి సమస్యలతో బాధ పడుతున్న వ్యక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేసినట్లు ఆయన పేర్కొన్నారు .తీవ్రమైన కంటి సమస్యలతో బాధ పడుతున్న వ్యక్తులకు జిల్లా ఆసుపత్రి సిపారసు చేశా మన్నారు.దృష్టిలోపం ఉన్న వ్యక్తులకు కంటి అద్దాలు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్డులో మంగళవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సీట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గైని రమేష్, మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తీగల నాగ గౌడ్, తుక్కోజి వాడి మాజీ ఎంపీటీసీ రమేష్ రావు, పద్మాజివాడి గ్రామ అధ్యక్షులు నల్లవెల్లి రాజిరెడ్డి,ముడేగం గ్రామ అధ్యక్షులు గంగాధర్,వజ్జపల్లి మాజీ ఉ పసర్పంచ్ సోమిరి ప్రభాకర్,బుచ్చిరెడ్డి, రుపతి,చందు,భరత్,టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాపూనగర్‌లో చలివేంద్రం ప్రారంభించిన సెక్రటరీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం లోని బాపూ నగర్ గ్రామంలో బోధన్ నిజామాబాద్ ప్రధాన రహ దారిపై గ్రామ పంచా యతీ వద్ద మంగళ వారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. బాపూ నగర్ గ్రామానికి చెందిన రేపాక వెంకటి తన తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళ వారం సెక్రటరీ పద్మ ప్రారంభించారు. ఈసందర్భంగా వెంకటి మాట్లాడుతూ. తన తండ్రి గారి జ్ఞాప కార్థం గ్రామంలో ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రానున్న రోజుల్లో ఎండలు మరింత అధికామ వుతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఈ కార్యక్రమంలో టిఏ జ్యోతి,సుజాత,రంగమ్మ,లలిత, రాజశేఖర్,కిరణ్,రాజు కుమార్, దానయ్య, శంకర్,రాజు,జిపి సిబ్బంది రాజయ్య,సింహాద్రి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా నిర్మిస్తున్న షెడ్డుకు భూమి పూజ లో పాల్గొన్న బండి రమేష్

### అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలి.. బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఏమీ లేని స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మన ప్రియతమ నాయకుడు అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి లోని దయారుగూడ అంబేద్కర్ విగ్రహ వద్ద సింగూరు పాండు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న షెడ్డు కు ఆయన మంగళవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, సంజీవ, మేకల రమేష్, మధుగౌడ్, నరసింహ,గోవిందు,అనిల్ ,రమణ,జ్యోతి,బండి సుధా,స్వరూప గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## కూకట్ పల్లి ఆర్టీసీ డిపో కొత్త స్కీంకు శ్రీకారం..

### భక్తులకు శ్రీరామ నవమి కానుక...

### ఇంటికే భద్రాద్రి సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలు...

### భక్తులు ముందుగా రు!151/- చెల్లించి బుకింగ్ చేసుకోవాలి..

### డిపో మేనేజర్ హరి




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం లో ఏప్రిల్ 6 న జరిగే సీతారాముల కల్యాణ కోటి గోటి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే డెలివరి చేయనున్నట్లు కూకట్ పల్లి డిపో మేనేజర్ డి.హరి తెలిపారు.శ్రీరామ నవమి రోజున జరిగే కల్యాణ తలంబ్రాల కోసం భక్తులు బుకింగ్ చేసు కోవాలని కోరారు.ఒక్క తలంబ్రాల ప్యాకేట్ ధర 151 గా,నిర్ణయించినట్టు తెలిపారు. అందులో 2 ముత్యాలు వెల్లడించారు.అందుకు గాను కూకట్ పల్లి డిపోలో సీతారామ కళ్యాన తలంబ్రాల పత్రికను ఆవిష్కరణలో కూకట్ పల్లి డిపో మేనేజర్,డిప్యూటీ సూపర్డెంట్ సి.హెచ్.రమేష్, సీనియర్ అసిస్టెంట్ సి.చైతన్య,సీనియర్ అసిస్టెంట్ ఫైనాన్స్ కె. సరిత,పాల్గోన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్, (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సప్లై బియ్యం) రేషన్ బియ్యం

### పట్టుకున్న జిల్లా అధికారులు,

### రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మంగళవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు,లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు,జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు,రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు,ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రాథమిక పాఠశాల ప్రజ్ఞోత్సవాలు

### ముఖ్యఅతిథి గా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు..

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి





గాంధారి మండల కేంద్రం లో మంగళవారం రోజు మండల స్థాయి పాఠశాల విద్యార్థుల ప్రజ్ఞోత్సవాలు 2025 లో భాగంగా మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు మండల విద్యాధికారి కార్యాలయంలో వివిధ పాఠశాల సముదాయాల స్థాయి నుండి మండల స్థాయిలో వ్యాసరచన, ముఖాముఖి మరియు లిఖిత పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను మొదటి రెండవ బహుమతులను కేటాయించడం జరిగింది. ఈ బహుమతులను జిల్లా విద్యాశాఖ అధికారి రాజు గారు ముఖ్య అతిథి గా విచ్చేశారు వారి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి గారు మరియు కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్ గారు, శ్రీనివాస్ గారు, రంగారావు గారు, కుమార స్వామి గారు పి ఆర్ టి యు మండల అధ్యక్షులు ప్రకాష్ గారు, తపస్ మండల ప్రధాన కార్యదర్శి స్వామి గారు, మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పెంటయ్య, మండల సిబ్బంది ప్రసాద్, రామారావు, రాజు, సాయిలు, కవిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.జిల్లా విద్యాధికారి గారు చేతుల మీదుగా మండల స్థాయిలో వివిధ విభాగలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 16 మంది విద్యార్థిని విద్యార్థులకి మొదటి ద్వితీయ బహు మతులతో పాటు ని అందించడం జరిగినది

## కాంట్రాక్ట్ విధానాన్ని చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా విధులు నిర్వహించాలి

### బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంట్రాక్ట్ విధానాన్ని చేసి సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల ద్వారా విధులు నిర్వహించాలని బిఎల్టియు రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజమాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ ఖమ్మం, వరంగల్ తదితర మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాల్టీల్లోని తరహాలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇంజనీరింగ్ సెక్షన్ లోని వాటర్ సప్లై, ఫిల్టర్ బెడ్స్, స్ట్రీట్ లైట్స్, గార్డెన్స్, శానిటేషన్ విభాగంలో డ్రైవర్స్, శానిటేషన్ జవాన్లు, స్లీపర్స్, డ్రైనేజ్ క్లీనింగ్, వర్క్ ఇన్స్పెక్టర్స్, సూపర్ వైజర్స్, బిల్ కలెక్టర్స్, కార్పొరేషన్ కార్యాలయం సిబ్బంది తదితరులను ఔట్ సోర్సింగ్ కార్మికుల సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లకు ఇవ్వడం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 30 లక్షల రూపాయల ఆదాయాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన ఎస్. సిద్ది రాములు మాట్లాడుతూ హైదరాబాద్ కు చెందిన కాంట్రాక్టర్లకు పనులు ఇవ్వడం వల్ల సంవత్సరానికి రూ.30 లక్షల రూపాయల ఆదాయాన్ని కార్పొరేషన్ నష్టపోతున్నదని చెప్పారు.అదేవిధంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో 434 మంది 14 సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా ఎలాంటి కమిషన్ లాభాపేక్ష లేకుండా పని చేస్తున్నారని, దీంతో మున్సిపల్ కార్పొరేషన్ కు సంవత్సరానికి రూ.15,10,320 అక్షరాల పదిహేను లక్షల పది వేల మూడు వందల ఇరవై రూపాయల ఆదాయం మున్సిపల్ కార్పొరేషన్ కు లబ్ది చేకురుతుందన్నారు.మిగిలిన దాదాపు 709 మంది కార్మికులు హైదరాబాద్ కు చెందిన కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ, కెఎన్ఆర్ మ్యాన్ పవర్ సర్వీస్, శ్రీ బాలాజీ సర్వీస్ ఏజెన్సీ కాంట్రాక్టర్లు టెండర్ల ద్వారా సంవత్సరానికి 30 లక్షల రూపాయల కమిషన్ పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ తదితర మున్సిపల్ కార్పొరేషన్ ల తరహాలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో హైదరాబాద్ కాంట్రాక్ట్ ను రద్దు చేసి 709 కార్మికులను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లను ఏర్పాటు కార్మికులకే పనులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సెక్షన్ యూనియన్ సినియర్ నాయకులు ఆర్. మురళి, డ్రైవర్స్ యూనియన్ అద్యక్ష, కార్యదర్శులు, ఎం. ఎల్లయ్య, నవిన్, వీలిన గ్రామాల అద్యక్ష కార్యదర్శులు సాయిలు, ప్రశాంత్, బిఎల్ టీయూ నగర అధ్యక్షుడు అనిల్, జిల్లా నాయకులు జె. విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (26-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/26/2025 8:39 AM Page 5

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-03-2025
5

# రైతాంగ పోరాటంతోనే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం

**కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించింది**

**ప్రధాని మోడీ ది జై అంబానీ..,**

**జై ఆదాని నినాదం**

**రైతు సంఘం రాష్ట్ర మహాసభల్లో**

**ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**నిజామాబాద్ నగరంలో భారీ ర్యాలీ**

**అట్టహాసంగా ప్రారంభమైన**

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం 3వ మహాసభలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




రైతాంగ పోరాటం ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ మహాసభలు నిజామాబాద్ నగరంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నుంచి పూలాంగ్ చౌరస్తా మీదుగా గోనె రెడ్డి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ రైతు ర్యాలీలో పాల్గొన్న రైతులపై పువ్వులుచల్లి ఆహ్వానం పలికారు. మార్గమధ్యలో పులాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం గోనె రెడ్డి ఫంక్షన్ హాల్లో బహిరంగ సభ నిర్వహించగా ఏ ఐ కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షు, ఆహ్వాన సంఘం కోశాధికారి కంజర భూమయ్య సభ అధ్యక్షత వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా సభలను ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందని, మూడు నల్ల చట్టాలను తెచ్చి రైతులను నిండా ముంచిందన్నారు. చారిత్రాత్మకమైన రైతుల పోరాటాల ఫలితంగానే మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు రద్దు చేయబడ్డాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి రైతులకు న్యాయం జరిగేలా చట్టాలు రూపొందించడం లేదని హెచ్చరించారు. పసుపు బోర్డు తెస్తామని చెప్పి ఎంపీ గా గెలిచిన ధర్మపురి అరవింద్ ఏట్టకేలకు పసుపు బోర్డు ఇచ్చిన పసుపుకు మద్దతు ధర ఇవ్వలేక రైతులను మోసం చేస్తున్నారన్నారు. పసుపు మద్దతు ధర ఇవ్వకుండా రైతులు రోడ్డు నెక్కే పరిస్థితి ఏర్పడేలా చేశారన్నారు. భారతదేశంలో నూటికి 75% మంది రైతులు వ్యవసాయం మీద ఆధారపడ్డారని, వారికి సరైన సదుపాయాలు కల్పించ లేకపోవడంతో పండించిన పంటకు గిట్టు బాటు ధర రాకపోవడంతో ఆత్మహత్యలు చేసు కుంటున్నారని అన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతిరోజు దాదాపు 36 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారంటే అందుకు కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధి విధానాలేనని అన్నారు. దేశంలో ఎన్నో జీవ నదులు ఉన్నప్పటికీని ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారని ప్రశ్నించారు. దేశంలో పంటలు పండే భూములు లేవా..? జీవనదులు లేవా..? కష్టపడి రైతులు లేరా అని ప్రశ్నించారు.కానీ ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేకపోవడం వల్లనే రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని అన్నారు. ప్రపంచ దేశాలలో వ్యవసాయానికి సబ్సిడీలు ఇచ్చి ప్రోత్స హిస్తుంటే,మోడీ ప్రభుత్వం మాత్రం సబ్సిడీలు ఇవ్వకుండా, అంబానీ ఆదానిలాంటి కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతు న్నాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగునీటి కోసం ఏ ఒక్క ప్రాజెక్టును కూడా సంపూర్ణంగా నిర్మించలేకపోయిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ విభజన చట్టంలో తెలంగాణకు ఎలాంటి ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించలేదని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఉన్న ప్రాజెక్టులకు మాత్రమే జాతీయ హోదా కల్పించి నిధులు విడుదల చేశారన్నారు. రాష్ట్రంలో సైతం కృష్ణ నదిలో వాటా తేల్చక పోవడంతో ఆంధ్రకు నీళ్ళు దోచుకుపోతున్నారని గుర్తు చేశారు. భాగం హేమంతరావు, పశ్య పద్మ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆకర్షితులై ప్రజలు ఓట్లు వేశారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వేర్చాలన్నారు. రెండు లక్షల రుణ మాఫీ పూర్తిగా అమలు కావడం లేదనీ, రైతు భరోసా పూర్తిగా అందలేదని, రైతులు పండించిన పసుపు, మిర్చి, వరి పంటకు గిట్టుబాటు ధర అందడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇటీవల తెలంగాణ జిల్లాలో వడగళ్ల వానతో తీవ్రంగా పంట నష్టం జరిగిందని, ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వంతోనే వ్యవసాయం సంక్షోభంలో కురుకు పోయిందన్నారు. కార్పోరేట్ వర్గాలకు భూమిని అప్పజెప్పి కుట్ర పన్నుతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం 16 లక్షల కోట్ల రూపాయలు అంబానీ, ఆదానీ అప్పులు మాఫీ చేశారని, రైతులకు మాత్రం మేలు జరిగే పనులు చేయడం లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలు శక్తులను సాయిబాబా, వరవరరావు లాంటి వారిని నిర్బంధించి అణచివేసే కుట్రలు చేశారన్నారు. మోడీ ప్రభుత్వం చతిస్గడ్ లో ఆదివాసీల మీద యుద్ధం ప్రకటించి, రాజ్యాంగ ఉల్లంఘన చేసి దౌర్జన్యంగా పాలన సాగిస్తుందన్నారు. ఈ దేశంలో రాజ్యాంగాన్ని రక్షించు కోవాలంటే ప్రతి ఒక్కరు కంకణ బద్ధులు కావాలని, రాజ్యాంగాన్ని మార్చేందుకు ఆలోచిస్తుందని, అలాంటి కుట్రలు జరుగుతున్నాయని, ప్రజాస్వామికవాదులు, లౌకికవాదులు, కమ్యూనిస్టులు పెద్ద ఎత్తున కలిసి, కార్మిక, కర్షకవర్గాలు ఏకమై పోరాటాలు సాగించాలని అందుకు ఈ మూడు రోజులపాటు ప్రణాళికలు రచించెందుకు ఈ మహాసభలు ఎంతో దోహదపడతాయన్నారు. బహిరంగ సభను ఉద్దేశించి ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నర్రా రామారావు రైతులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, సిపిఐ జిల్లా నాయకులు వై. ఓమయ్య, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వై. రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డికె రాజేశ్వర్, రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు, ఆహ్వాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్‌ల అక్రమ అరెస్ట్‌లను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన..

**ఆశలకు ఫిక్సడ్ వేతనం రూ. .18000 ఇవ్వాలి అసెంబ్లీలో చర్చించాలి**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ చౌరస్తా లోనీ తెలంగాణ తల్లీ విగ్రహం దగ్గర ఆశల అక్రమ అరెస్ట్ లను నిరసిస్తూ నల్ల బ్యాడ్జిల తో నిరసన చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు,చలో కోఠి కమిషనరేట్ ధర్నా చేస్తున్న ఆశ వర్కర్ లను రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్బంధం లో అరెస్ట్ లు చేసిన వేలాది మంది ఆశలు కోఠి కీ వస్తే ధర్నా జరగకుండా అక్రమ అరెస్ట్ లు చెయ్యడం మగ పోలీస్ లు మహిళా ఆశల ను అరెస్ట్ లు చెయ్యడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశలకు ఫిక్సిడ్ వేతనం 18000రూ ఇవ్వాలని,ఇఎస్ ఎస్ ఐ,పిఎస్ లను అమలు చెయ్యాలని,ఖర్చులకు 50,000రూ, రిటర్న్ మెంట్ బెన్ఫిట్ లు కల్పించాలని ఆ విషయాల పై అసెంబ్లీ లో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చెసారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ లీడర్ లు అనిత, సబియా, ఆశలు భాగ్యలక్ష్మి, అపర్ణ, రేణుక, పద్మమ్మ, దీప్తి, లలిత,మంజుల తదితరులు పాల్గొన్నారు...

# రైతులను దగా చేసిన కాంగ్రెస్



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని సహకార సంఘాలలో రైతులకు రుణమాఫీ చేసింది 30 శాతం మాత్రమేనని, రైతులను మోసం చేసి దగా చేసిందని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పడిగల రాజేశ్వరరావు ఆరోపించారు. మంగళవారం సదాశివనగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో ఆయా గ్రామాల రైతులు ఆయనను కలిసి తమకు రుణమాఫీ కాలేదని కనీసం రైతు భరోసా కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదాశివనగర్ సింగిల్ విండోలో 1000 మందికి రుణమాఫీ కావలసి ఉండగా 257 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని, ఆయన రైతులకు వివరించారు. అలాగే పద్మాజివాడి సింగిల్ విండోలో 911 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 277 మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. అలాగే ఉత్తునూర్ సొసైటీలో 1420 మందికి రుణమాఫీ కావలసి ఉండగా కేవలం 555 మందికి మాత్రమే రుణమాఫీ అయిందని ఆయన వివరించారు. ఎంతో మంది నిరుపేద రైతులు ఇంకా రుణమాఫీ చేస్తారని ఆశగా ప్రభుత్వం వైపు ఎదురుచూస్తుండగా వ్యవసాయ శాఖ మంత్రి నిండు శాసనసభలు ఇక రుణమాఫీ చేయమని పేర్కొనడం ఇంతవరకు సమంజసమన్నారు. 2 లక్షల లోపు గా ఉన్న రైతులు కూడా ఎంతోమంది ఉన్నారని రెండు లక్షల పైన ఉన్న వారికి ఆ డబ్బు కడితే రుణమాఫీ వర్తిస్తుందని మాటలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. ఎంతో మంది రైతులు అప్పులు తెచ్చి రెండు లక్షల పైనున్న అప్పులు చెల్లించారని వారికి రుణమాఫీ చేయమని చెప్పడం రైతులను నమ్మించి గొంతు కోయడం కాదని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా రెండు లక్షల లోపు గా ఉన్న వారికి కూడా రుణమాఫీ రాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం జాబితా తెప్పించుకొని వారికి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వానికి చేతకాకపోతే తామే ఆ జాబితాను ప్రభుత్వానికి పంపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే వానకాలం రైతు భరోసా ఎగా కొట్టిన ప్రభుత్వం కనీసం రబ్బిలోనైనా కొందరికి రైతు భరోసా వేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చి రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టిన ప్రాణహిత చేవెళ్లకు నిధులు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల పనులు చేపట్టడానికి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేనియెడల గ్రామ గ్రామాన కమిటీలు ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ సమావేశంలో రైతులు పద్మ జివాడి లింగం, వజ్జేపల్లి మల్లయ్య, మల్లుపేట హన్మాండ్లు, పొన్న గోవర్ధన్, మాజీ సర్పంచ్ రమేష్, పద్మజివాడి గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అట్టహాసంగా జేఎన్టీయూ వైస్-ఛాన్సలర్ అంతర్ కళాశాల క్రీడా పోటీలు

**క్రీడా పోటీలను ప్రారంభించిన**

**జేఎన్ టి యూహెచ్ వైస్ - ఛాన్సలర్ టి. కిషన్ కుమార్ రెడ్డి.**

**ఈ క్రీడలు నా బాల్యాన్ని గుర్తు చేశాయి..**

**గెలుపు ముఖ్యం కాదు పాల్గొనడమే గెలుపుతో సమానం..**

**విద్యతో పాటు క్రీడలను అభ్యసించే విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తా : జెఎన్ టి యూ హెచ్ వైస్-ఛాన్సలార్ కిషన్ కుమార్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జేఎన్టి యూ హైదరాబాద్ యూనివర్సిటీలో జేఎన్ టి యూహెచ్ వైస్ ఛాన్సలర్ ట్రోఫీ కబడ్డీ, ఖో ఖో క్రీడా పోటీలను జేఎన్ టియూ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. టి. కిషన్ కుమార్ రెడ్డి,జేఎన్ టి యూ హెచ్ క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జేఎన్ టి యూ హెచ్ అంతర్ కళాశాలల పోటీలు నిర్వహించడం చాలా శుభప్రదం, క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొనడం వల్ల క్రీడలతో మానసిక ఒత్తిడి శారీరక దారుడ్యంని ఎంచుకోవడం తో పాటు, మానసిక ఉల్లాసం కలిగిస్తాయి. ఈ క్రీడలను చూస్తుంటే తమ చదువుకునే రోజులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయని తన చదువుకునే రోజుల్లో క్రీడలను అభ్యసించి క్రీడలతో పాటు విద్య పెంపొందించుకొని, ఈ స్థాయిలో ఉన్నారని గుర్తుచేయడం జరిగింది. ప్రతి క్రీడాకారులు మీయొక్క బంగారు భవిష్యత్తు శారీరక దారుడ్యం ను పెంపొందిస్తే అది మీ మేధాశక్తిని పెంచుతుంది. క్రీడల్లో పాల్గొన్నటువంటి క్రీడాకారులకు విద్యార్థిని విద్యార్థులను వారు అభినందించారు. నేటి సమాజంలో సెల్ఫోన్లకు యువత ఆకర్షితులై వారి యొక్క విలువైన సమయాన్ని, బంగారు భవిష్యత్తును వృథా చేసుకుంటు సమయంతో పాటు శరీరాన్ని నాశనం చేసుకునేటువంటి పరిస్థితుల్లో క్రీడల్లో పాల్గొనాలనే ఒక మంచి ఆలోచన మీలో ఉన్నందుకు క్రీడాకారు పాటు ఆశీర్వధిండం జరిగింది. విద్యార్థిని విద్యార్థులందరు ప్రతిరోజు ఉదయం, సాయంకాల వేళలో కనీసం ఒక గంట వ్యాయామం చేయడం వలన మన శరీరాన్ని నియంత్రణలో ఉంచడం మన యొక్క మేధాశక్తిని పెంపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారులు కూడా ఇలాంటి లీగ్ టోర్నమెంట్స్, అంతర్ కళాశాల టోర్నమెంట్ మండల, డిస్టిక్ లెవెల్ టోర్నమెంట్స్ నుండే ఉన్నత శిఖరాలకు వెళ్లే అవకాశాలు ఉంటాయి కావున క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు ఏ ఒక్క అవకాశాన్ని వృథా చేయకుండా మీరు సూచించినకున్న క్రీడల్లో క్రీడా మెలకువలు, క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని మీ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గెలుపు ఓటమి అనేవి సహజం మనం పట్టుదలతో చేసే ప్రతి పనిలో తప్పకుండా విజయం సాధించాలని క్రీడా స్ఫూర్తితోనే ఈ క్రీడల్లో పాల్గొని అందరూ సంతోషంగా ఉండాలని వారు కోరారు. జేఎన్టీయూ నుండి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే ప్రతి క్రీడాకారునికి జేఎన్ టి యూ హెచ్ క్రీడా కౌన్సిల్, సహాయ సహకారాలు క్రీడాకారులకు ఎల్లవేళలా ఉంటాయని క్రీడల కోసం తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ హైదరాబాద్ సెక్రటరీ,స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ యన్.యస్.దిలీప్,జేఎన్ టి యూహెచ్ సీనియర్ ప్రొఫెసర్ బాలు నాయక్,జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్ బి. కైలాష్ యాదవ్,జేఎన్ టి యూ హెచ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్, తెలంగాణ జూడో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డి సంతోష్ కుమార్ పాల్గొనడం జరిగింది...

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ ,రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరు చుద్దామని పిలుపు నిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975,9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ, సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, ఆర్ఎంపి వైద్యుడు పేరం రమేష్, ఆరెల్లి కుమార్, దాతలు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో రైతులకు అధిక లాభాలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నానో ఎరువులలైనటువంటి నానో యూరియా,నానో డిఏపి వంటి ఎరువుల వినియోగంతో రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి తెలిపారు. మంగళవారం మండలంలోని సండ్రోన్ పల్లి గ్రామంలో గల రైతు వేదిక లో ఆమె, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి,కనకరాజు లతో కలిసి రైతులకు నానో ఎరువులలైనటువంటి నానో యూరియా,నానో డీఏపీ వంటి ఎరువుల వలన పంటలకు కలుగు ప్రయోజనాలు, వాడు విధానం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,నానో ఎరువులు తక్కువ పరిమాణంలో తక్కువ పెట్టు బడితో రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. ఇవి సాధారణ యూరియా బస్తా కంటే 20 శాతం తక్కువ ధరలోనే అదే స్థాయి పోషకాలు అందిస్తాయని వివరించారు. నానో ఎరువులు పర్యావరణ హితంగా ఉండి,నేలను,నీటిని తక్కువగా కలుషితపరుస్తాయన్నారు.ఇవి నెమ్మదిగా కరిగి, మొక్కకు పూర్తిస్థాయిలో అందుతుందని,మొక్కలను పూర్తిస్థాయిలో నియంత్రిస్తుందని తెలిపారు. నానో ఎరువుల రవాణాకు, నిల్వకు, పంటకు అందించేందుకు సౌకర్యవంతంగా ఉంటాయన్నారు.నానో ఎరువులను కేవలం పిచికారి రూపంలో మాత్రమే మొక్కలకు అందించాలని సూచించారు.ఒక లీటర్ నీటికి 4 మిల్లీలీటర్ల నానో ద్రవణాన్ని కలిపి పై పాటుగా రెండు, మూడు సార్లు పిచికారి చేసుకోవాలని తెలిపారు.మండలానికి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ కింద బ్యాటరీ లేదా చేతి పిచికారి పంపులు (జనరల్ 3, ఎస్టి 1), పవర్ స్ప్రేయర్లు (జనరల్ 3, ఎస్టీ 1), రోటావేటర్లు (జనరల్ 2), ట్రాక్టర్ పనిముట్లు (జనరల్ 2) మంజూరైనట్లు తెలిపారు. ఇవి కేవలం మహిళ రైతులకు మాత్రమే మంజూరె_య్యాయని సూచించారు. అదేవిధంగా సబ్సిడీ తదితర వివరాలకు మండల వ్యవసాయ అధికారిని, విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం మండలంలోని రైతులు పాల్గొన్నారు.

# మత్కేపల్లిలో అఖిలపక్షం కమిటీ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనలతో మత్కేపల్లి (నమవరం) గ్రామంలో అఖిలపక్షం కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లాన్ నిధులు కింద సీసీ రోడ్డులు , డ్రైనేజి కాలువలకు 50 లక్షలు రూపాయల నిధులతో ఎస్సీ కాలనీ అభివృద్ధి కొరకు కాలనీవాసులతో తిరుగుతూ చర్చించి పలు సలహాలు సూచనలు చేసారు. ప్రతి ఒక్కరు అభివృద్ధి కోసం సహకరించాలని చింతకాని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మత్కేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కంచం కోటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, మండల ఉపాధ్యక్షులు బోల్లకొండ రామారావు,గోద ప్రసాద్,నర్సంశెట్టి శ్రీనివాసరావు, బొల్లికొండ వెంకట నారాయణ,గోద వెంకన్న,బండి ఉపేందర్,కొల్లి నరేష్,కొల్లి బిక్షం,సామేలు,కొల్లి రామారావు, జిల్లపల్లి నాగేశ్వరరావు,దర్శ బాలకృష్ణ,దర్శన నాగేశ్వరావు,కొమ్ము వెంకట నారాయణ, వేల్పుల లవ్ కుమార్,జిల్లాపల్లి గోవిందరావు,బండి రామ్మూర్తి,పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# చట్టబద్ధంగా మంచిగా పని చేస్తే తప్పక గుర్తింపు





## గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా ఉంచాలి

## రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని, మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు లభిస్తుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ తెలిపారు. నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఆయన మంగళవారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కమీషనరేట్ పరిధిలోని డిసిపి లు, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొనగా, ఈ సమావేశంలో ముందుగా సిపి పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై వివరాలు సేకరించారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ల వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా నిర్వహించారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సైతం ఆయన పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని, ఎస్సి, ఎస్టీ కేసులలో న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరపాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు, సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారంపై అవగాహనా ఉండాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారుల వ్యవస్థను ఏర్పాటు చేసుకొని, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, సిసి కెమెరాలతో జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుందని, అదే ప్రజలతో మంచి సత్ససంబంధాలను కొనసాగిస్తే, బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుందని తెలిపారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పాట్రోలింగ్ ముమ్మరం చేయాలని, ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలని, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలని, అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలని సూచించారు. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని తెలిపారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రవాణా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలని, గంజాయి సేవించే వారిపై సైతం కేసులు నమోదు చేయాలని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘువేంద్రరావు, గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని మున్సి పాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛభారత్లో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యంపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పెయింటింగ్తో సహా అన్ని పనులను పూర్తి చేయాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సు, ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు, లే-అవుట్ల అనుమతులు, పారిశుద్ధ్యం, కూరగాయల యార్కెట్, విద్యుత్ చార్జీలు, తైబజార్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇతర అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలకు అన్ని మార్గాలలో ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎఫ్టిఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సరైన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్తం అందజేస్తాం...



## చిత్రాల ప్రమోద్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని దాతలకు వివరించడంతో రక్త దాతలు ముందుకు వచ్చారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ముందుకు వచ్చి మంగళ వారం రక్త దానం చేశారు. రక్త దానం చేయడంలో తాము ముందుంటామని హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చిత్రాల ప్రమోద్ కుమార్ (చిన్న) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయన్నారు. అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది అన్నారు. ఒకరు రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడిన వారమవుతాము తెలిపారు. రక్త దానం చేసిన వారిలో వినీత్, అభిలాష్, సుదీప్, శివ, సాయి కృష్ణ, కిషోర్, జోయల్, కళ్యాణ్, మహేష్, సాకేత్ వర్మ, రాజ్ కుమార్ ఉన్నారు.

# నేటి నుండి మూడు రోజులు ఎడపల్లి రైల్వేగేటు మూసివేత...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ -నిజామాబాదు ప్రధాన రహదారిపై గల ఎడపల్లి రైల్వే గేటును నేటి నుండి మూడు రోజుల పాటు తాత్కాలికంగా మూసి వేయ ఎనున్నట్లు నిజామాబాదు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వేట్రాక్ మారమ్మ త్తులు, నిర్మాణ అభివృద్ధి పనుల్లో భాగంగా బుధవారం ఉదయం నుండి శుక్రవారం రాత్రి వరకు మూసివేయనున్నామన్నారు. తిరిగి పనులు పూర్తయిన తర్వాత శనివారం నుండి యధావిధిగా వాహనాల రాకపోకలు సాగించ వచ్చున్నారు. ఈమూడు రోజులు ప్రయాణికులు, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలైన సాటాపూర్ గేటు నుండి ఏఆర్పీక్యాంప్, అంబం మార్గాల గుండా రాకపోకలు సాగించాలని కోరారు. అలాగే భారీ వాహనాలు సాటాపూర్ గేటు నుండి రెంజల్ మీదుగా రాకపోకలు సాగించాలని అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు సహకరించాలని కోరారు.



# జాన్కంపేట్‌లో ఘనంగా హనుమాన్ స్వాముల శోభయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట గ్రామంలో హనుమాన్ స్వాముల మండల దీక్ష శోభయాత్రను హనుమాన్ దీక్షా పరులు శోభాయమానంగా నిర్వహించారు. ఎడపల్లి మండలం జాన్కంపేట గ్రామంలో నిర్వహించిన హనుమాన్ స్వాముల మండల దీక్ష శోభయాత్రకు విచ్చేసిన హనుమాన్ దీక్షా పరులు పాల్గొన్నారు. ఈమేరకు హనుమాన్ స్వాములు ఆంజనేయ స్వామి విగ్రహానికి పూలమాలలతో అలంకరించిన రథంపై స్వామివారిని గ్రామంలోని హనుమాన్ మందిరం నుండి ప్రధాన వీధుల గుండా భక్తి శ్రద్ధలతో ఊరేగించారు. ఆంజనేయ స్వామి రథం ముందు దీక్షాపరులు ఆనంద పారవశ్యంతో నృత్యాలు చేస్తూ, భక్తి పాటలు పాడుతూ స్వామివారి శోభ యాత్రను కొనసాగించారు. మహిళలు హారతులతో వారికి స్వాగతాలు పలుకుతూ హనుమాన్ దీక్షపరులు పాదయాత్ర



చేస్తున్న రహదారిపై బిందెలతో నీళ్ళను చల్లుతూ భక్తి శ్రద్దలు చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి లింగం, రవిరాజు, మంద సంజీవ్, గణేష్, సతీష్, ప్రవీణ్, కార్తీక్ లతో పాటు



పలువురు హనుమాన్ దీక్షాస్వాములు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# నేడు జాన్కంపేట్ సహకార సంఘంలో మహాజన సభ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజనసభ (జనరల్ బాడీ మీటింగ్) నేడు ఉదయం 10.30 గంటలకు సొసైటీ వద్ద నిర్వహించనున్నట్లు సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాజన సభకు ముఖ్య అతిథిగా ఐడీసీఎంఎస్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల చైర్మన్ తారాచంద్ నాయక్ హాజరు కానున్నారని, ఈ మహాజన సభకు సొసైటీ సంఘ సభ్యులు మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# ఏక కాలిక ఎన్నికలపై విస్తృత ప్రచారం చేయాలి : కొండ ఆశన్న

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఏక కాలిక ఎన్నికల్లో బిల్లులో భాగంగా కేంద్ర ప్రభుత్వం 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానాన్ని అమలు చేసేందుకు బిల్లు రూపొం దించిందని ఈ బిల్లు వల్ల దేశ ప్రగతికి కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కన్వీనర్ కొండఆశన్న అన్నారు. మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ... దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరుగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ముఖ్యంగా దేశ ఆర్థిక ప్రగతి కుంటుపడుతుందన్నారు. కార్యకర్తలు ఈబిల్లు ప్రాముఖ్యతను పోలింగ్ బూత్ ల వారీగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కందగట్ల రాంచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల కో కన్వీనర్ గంగాధర్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, బూతు అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్, కట్కం అరుణ్, కట్కం సుధాకర్, చింతల వేణు, గడ్డం అమర్, సురేష్, రాకేష్, రాజు ప్యాట గంగాధర్, ద్యాకం సాయిరెడ్డి ఎడపల్లి మండల బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# నేడు గాంధారిలో తైబజార్ వేలం

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి గ్రామ పంచాయతీ పరిధిలోని తైబజార్ వేలంను బుధవారం ఉదయం 11.30 గంటలకు నిర్వ హిస్తున్నట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 1 లక్ష డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఈ తైబజార్ ఒక సంవత్సరం కాలానికి నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు

# జాన్కంపేట్ వద్ద రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి గాయాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అతి వేగంగా, నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామ శివారులోని దర్గా వద్ద చోటుచేసుకుంది వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్తున్న ఓలారీ అశోక్ సాగర్ చెరువు కట్ట వద్ద గల దర్గావద్ద ఇరుకు రోడ్డు లో ముందు నుండి వాహనాలు రావడంతో ఒకేసారి బ్రేకులు వేయగా వెనకాల నుండి వస్తున్న కారు సైతం సడన్ బ్రేకులు వేశాడు. ఈ క్రమంలో కారు వెనకాల నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టడంతో కారులో ఉన్న బోర్గం గ్రామానికి చెందిన దేశెట్టి రవితో పాటు అతని భార్యకు తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటనలో కారు అద్దాలు, ముందు భాగం పూర్తిగా ధ్వంసమయ్యాయి. గాయపడ్డ క్షతగాత్రులను హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల పిర్యాదు మేరకు నిర్లక్షంగా, అతివేగంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్ రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాపై సిపి కొరడా..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఇసుక అక్రమ రవాణా పై నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కొరడా జులిపించారు. టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారు జామున దాడులు చేసి టిప్పర్ లను పట్టుకున్నారు. సాలుర మండలం మంధర్నా గ్రామ శివారులోని మంజీరా నది నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న 9టిప్పర్ లను, మూడు జెసిబి లను స్వాధీనం చేసుకున్నారు. 12మంది డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. వీటిని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దాడులలో టాస్క్ ఫోర్స్ సీఐ అంజయ్య, ఎస్సై గోవింద్ సిబ్బంది ఉన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-03-2025
7

# లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ లతో కలిసి పిసిపిఎన్డిటి గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యులచే సెంటర్లు నిర్వహించబడుతున్నాయన్నారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన



వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యలు ఆపేద్దాం, ఆడపిల్లలను రక్షించుకుందాం అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బామ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని, స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్కానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డ్ డిస్క్ భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్-రేలకు సంబంధించిన వైద్యులు, సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, ఫిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపి లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఆర్ఎంపి లు, పిఎంపి లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఏ ప్రసాద్, డాక్టర్ కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఎస్ఓ కాంతారావు, ఎన్జిఓ లు డాక్టర్ రాధిక, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రమణ, మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ రావు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి మత్స్య సొసైటీకి నగదు బదిలీ చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మత్స్యకారులకు చేప పిల్లలకు బదులుగా సొసైటీ ఖాతాలో నగదు బదిలీ చేయాలని తెలంగాణ మత్స్యకారుల, మత్స్య కార్మిక సంఘం (టిఎంకేఎంకేఎస్) జిల్లా కార్యదర్శి బోడెంకి చందు డిమాండ్ చేశారు. జిల్లాలోని నెన్నెల మండలం ఆవడం గ్రామంలో మంగళవారం సంఘం నెన్నెల మండల ముఖ్య బాధ్యుల సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా చందు మాట్లాడుతూ, నగదు బదిలీ చేయడంతో నాణ్యమైన చేప పిల్లలను మత్స్యకారులే కొనుగోలు చేస్తారని, ఉచిత చేప పిల్లల పథకం ద్వారా కాంట్రాక్టర్లు అభివృద్ధి అయ్యారే తప్ప మత్స్యకారులు అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. ప్రతి సొసైటీ నిర్వహణకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్స్ గ్రేషియా చెల్లించాలన్నారు. చెరువులు, కుంటలను కబ్జాల నుంచి కాపాడాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు ప్రాధాన్యం ఇయ్యాలని కోరారు. 50 సంవత్సరాల వయస్సు పైబడిన మత్స్యకారులకు ప్రతి నెల 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. చెరువులు, కుంటలు ఎండిపోయిన సొసైటీకి మత్స్య భరోసా కింద ప్రతి ఒక్కరికి నెలకు 15 వేల రూపాయలు ఇచ్చి, గ్రామాల్లోని వలసలు ఆపాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుమ్ముల ఆశన్న, మంచర్ల రాజేందర్, తోకల సంతోష్, మాచర్ల వెంకటేష్, చంద్రశేఖర్, తోకల మల్లేష్, భీమన్న, మధు, కిరణ్, నరేష్, వినయ్ లు పాల్గొన్నారు.



# ఆసక్తి గల మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాల బాధ్యతలను కేటాయిస్తాం

## ఏ దశలోనూ రైతులు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఆసక్తి గల మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాల బాధ్యతలను కేటాయిస్తామని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు.మహిళా సంఘాల ప్రతినిధులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించే మహిళా సంఘాలకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా మద్దతు అందిస్తామని భరోసా కల్పించారు. ముఖ్యంగా ధాన్యం రవాణాకు సంబంధించిన లారీల విషయంలో, అలాగే హమాలీల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో మహిళా సంఘాల ద్వారా 110 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఇంకనూ జిల్లాలో ఆసక్తి కలిగిన మహిళా సంఘాలు కేంద్రాల నిర్వహణకు ముందుకు వస్తే, వారి అర్హతను పరిశీలించి నిర్వహణ బాధ్యతలు కేటాయిస్తామని కలెక్టర్ సూచించారు. కేంద్రాల నిర్వహణ తీరు గురించి స్పష్టమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, లావాదేవీల నిర్వహణను సక్రమంగా నిర్వర్తించాలని హితవు పలికారు. ధాన్యం సాధారణ రకానికి క్వింటాలుకు రూ. 2300, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320 రూపాయలను ప్రభుత్వం అందజేస్తుందని, దీనితో పాటు సన్న ధాన్యానికి బోనస్ రూపంలో అదనంగా క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ప్రభుత్వం రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తుందని అన్నారు. ఇలా పెద్ద మొత్తంలో ఆర్థిక పరమైన లావాదేవీలతో ధాన్యం సేకరణ ప్రక్రియ ముడిపడి ఉన్నందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా రికార్డుల నిర్వహణను సక్రమంగా నిర్వహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ ప్రక్రియ ముగిసిన మీదట తూకం యంత్రాలను సంబంధిత మార్కెట్ కమిటీలకు తిరిగి జాగ్రత్తగా అప్పగించాలని, గన్నీ బ్యాగులను సక్రమంగా లెక్కిస్తూ అధికారులకు అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, షామియానాలు, కుర్చీలు వంటి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులకు ధాన్యం బిల్లులతో పాటు, కేంద్రాల నిర్వాహకులకు కమిషన్ డబ్బులను సకాలంలో చెల్లించేలా చొరవ చూపుతామన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, మెప్మా పీ.డీ రాజేందర్, డీసీఓ శ్రీనివాస్, మార్కెటింగ్ ఏ.డీ గంగవ్వ, స్వయం సహాయక మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రక్త నిధి కేంద్రంలో రక్తం కొరత లేకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్తం కొరత తీవ్రంగా ఉందని, రక్తం కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ మంగళవారం ప్రకటనలో కోరారు. మంచిర్యాల రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో తలసేమియా, సికిల్ సెల్ బాధితులు సుమారు 832 మంది నిత్యం రక్తం ఎక్కించుకుంటూ, వైద్యం పొందు తున్నారని తెలిపారు. వీరందరికీ 15 నుంచి 20 రోజులకు ఒకసారి రక్తాన్ని జీవితాంతం ఎక్కించాలని, ప్రస్తుతం వేసవికాలం, విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న సమయం కావడంతో రక్తపు ఇచ్చే దాతలు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.గత వేసవి కాలంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించారని గుర్తు చేశారు. అదేవిధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైతం రక్తదాన శిబిరాలు నిర్వహించారన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ సైతం స్పందించి ప్రతి మండలంలో మండల తహశీల్దార్ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, వేసవికాలంలో రక్తం కొరత లేకుండా చూడాలని కోరారు. తలసేమియా పిల్లలకు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారందరికీ ప్రతినెల సుమారు 700 నుంచి 800 వరకు రక్తం ప్యాకెట్లు అవసరం ఉందని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి, రక్తం నిలువలు పెంచాలన్నారు.

# రామకృష్ణాపూర్ నుండి స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి కార్మికుల ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలకు స్కూల్ బస్సును సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ ప్రసన్నకుమార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వెంకట స్వామి మాట్లాడుతూ, రామకృష్ణాపూర్ ఏరియాలోని యువ కార్మికులు వారి పిల్లలను చాలా మందిని మంచిర్యాల పట్టణంలోని వివిధ పాఠశాలలో చదివిస్తున్నారని, ఆయా పాఠశాలల యాజమాన్యాలు అధికంగా బస్సు ఫీజులు వసూలు చేయడంతో ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు వారి పిల్లలకు సైతం ఈ సమస్య మూలంగా ఆసుపత్రిలో పనిచేయడానికి ముందుకు రావడం లేదన్నారు. సింగరేణి యాజమాన్యం గోదావరి ఖని, జైపూర్ థర్మల్ ప్లాంట్ లో కార్మికుల పిల్లల కోసం సాధారణ అద్దె పద్ధతిన స్కూల్ బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదేవిధంగా వచ్చే విద్యాసంవత్సరం నుండి రామకృష్ణాపూర్ నుండి సైతం ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఆసుపత్రి పిట్ కార్యదర్శి శ్రీకాంత్, సిబ్బంది షఫీ, విజయ, కుమారి, ధనలక్ష్మి, మల్లీశ్వరి, మానస, రాజేంద్రప్రసాద్, ప్రశాంత్, రమేష్ లు పాల్గొన్నారు.

# మీరు గెలిసి కానుకగా ఇవ్వండి.. నేను అభివృద్ధి చేసి చూపిస్తా..

టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.




మీరు స్థానికసంస్థల ఎన్నికల్లో గెలిసి కానుగా ఇస్తే నేను నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని , జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం మాక్లూర్ ఎస్ ఆర్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన సందర్భముగా, కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరీ వినయ్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని చెప్పారు.ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశాన్ని పెట్టాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది. వారి చేతుల్లో దేశం వెళ్లితే మన బతుకులు భద్రంగా ఉంటాయా మీరే ఆలోచించండి.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించారనిదన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించి..గ్రామ గ్రామాన సంవిధాన్ ర్యాలీలు నిర్వహించాలన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే మన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం,నిరుద్యోగులకు గత 15 నెలలో 58,868 ఉద్యోగాలను కలిపించింది. ఇవే కాక రానున్న రోజులలో 30,228 ఉద్యోగాల నియామకాలకు కసరత్ చేస్తోందన్నారు.గ్రూప్ 1,2,3,లలో అంగన్వాడి,14236 ఉద్యోగాలభర్తీకి గ్రామ పాలనా ది కారులకు 10954 ఇ ద్యోగాలభర్తీకి గ్రేన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రానున్నారోజుల్లో ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచులగా గెలిస్తే ఆర్మూర్ తోపాటు,మాక్లూర్ మండలం ఎన్నో విభాగాల్లో అంభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమాల్లో ఈయనతోపాటు మాక్లూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిప్రకాష్, జిల్లా మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్, రావు, డీసీసీ సెక్రెట్రి డేగ పోశెట్టి, పంచాయతి రాజ్ అధ్యక్షులు గంగాధర్ గౌడ్ , మాక్లూర్ సొసైటీ అధ్యక్షులు బూరోళ్ల అశోక్,మాజీ అధ్యక్షులు, మాజీసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు , కార్యకర్తలు,



# ఎడపల్లి పెద్దచెరువు శిఖం కబ్జాపై పోలీసులకు పిర్యాదు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని,కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులు ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి. దుబ్బాతండాకు చెందిన నేనావత్ గోపాల్ అనే రైతు గతంలో ఎడపల్లి శివారులోని పెద్ద చెరువు శిఖం భూమిని కబ్జాచేసి దర్జాగా వ్యవసాయం చేసుకొంటూ ఉన్నాడని, ఇటీవల ఎడపల్లి మండల సర్వేయర్,ఆర్ ఐలు నిర్వహించిన సర్వేలో వెల్లడయిందని తెలిపారు. చెరువు శిఖం సర్వే నెంబరు 314 లోని 30గుంటల భూమి అక్రమంగా ఆక్రమించుకొన్నట్లు వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు.దీనిపై గతంలో అక్రమణకు గురైన శిఖం భూమిని ఖాళీ చేయాలని ఇరిగేషన్ అధికారులు సదరు రైతుకు నోటీసులు సైతం ఇచ్చినప్పటికి రైతు స్పందించలేదని,దీంతో ఇరిగేషన్ ఏఈ వెన్ను సుస్మిత మంగళవారం సదరు రైతు నేనావత్ గోపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎడపల్లి పోలీసులకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.



PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
26-03-2025


## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### పోలీస్ కళాబృందం చే విద్యార్థులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు భిక్కనూర్ KGBV%) కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ నందు కామారెడ్డి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా అపరిచిత వ్యక్తులతో సోషల్ మీడియా నందు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. షీటీం, సైబర్ క్రైమ్, గురించి అవగాహన కల్పించారు. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని అన్నారు, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా టోల్ ఫ్రీ నెంబర్ 100, 108, 1930, 181 లకు ఫోన్ చేయలని అన్నారు. ప్రతి మహిళ ఫోన్ నందు T -Safe ap డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మరియు మాదకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, బిక్కనూర్ పోలీస్ సిబ్బంది, మరియు పాఠశాల ప్రత్యేక అధికారిని హరిత, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కేకే ఓసిపి మేనేజర్ తన వైఖరి మార్చుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి మేనేజర్ కార్మికుల ఇబ్బందులకు గురి చేస్తున్న తన వైఖరిని మార్చుకోవాలని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ సూచించారు. మంగళవారం ఆయన ఓసీపీని సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓసిపి కార్మికులు భోజన విరామ సమయంలో భోజనం చేస్తుండగా వారి భోజనం పూర్తికాక ముందే వారిని ఓసిపి లోపలికి పంపించడం, అదేవిధంగా వారిపైన సూపర్వైజర్ లతోని ఒత్తిడి చేస్తూ, కార్మికులను సరిగ్గా భోజనం చేయకుండా చేసి, కార్మికులను ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. అదేవిధంగా కార్మికులు నిత్యం పూజలు చేస్తున్న మైసమ్మ అమ్మవారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్మికులు మేకల తోటి పూజలు నిర్వహిస్తారని, ఆ పూజలను సైతం ఓసిపి పరిధిలో ఎవరూ చేయకూడదని కార్మికుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఆంక్షలు విధించడం తగదన్నారు. గనిలో పనిచేసే కార్మికులు, అధికారులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మైసమ్మకు మొక్కులు చెల్లించే అనావతి సింగరేణిలో అనేక సంవత్సరాలు నుండి ఉందని, సింగరేణి వ్యాప్తంగా ప్రతి గనులు, విభాగాలలో మైసమ్మ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కేకే ఓసిపి మేనేజర్ దానిని వ్యతిరేకిస్తూ ఆదేశాలు ఇవ్వడం సరైనది కాదన్నారు. అదేవిధంగా ఓసీపి లో పనిచేస్తున్న కార్మిక సమస్యలను ఆయన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఓసిపి లోపలికి వెళ్లి విధులు నిర్వహిస్తున్న మహిళలకు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు వాటిని ఏర్పాటు చేయలేదని, ఓసి లో స్పాటర్లను పెట్టకపోవడం, వారికి గొడుగులు ఇవ్వకుండా, ఎండలో నిలబెట్టడం, సర్వే విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ఎండాకాలం గొడుగులు ఇవ్వకపోవడం, మహిళలకు ఇచ్చినటువంటి గదులలో భోజనం చేయడానికి బెంచీలు ఏర్పాటు చేయకపోవడం లాంటి అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. వీటిని ఓసిపి మేనేజర్ దృష్టికి తీసుకువెళ్తే, కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, యూనియన్ ఓసిపి ఇంచార్జ్ ఆర్నకొండ ఆంజనేయులు, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ జి సత్యనారాయణ, నాయకులు పి బానయ్య, దినేష్, రాజేష్ కుమార్ యాదవ్, గాండ్ల సంపత్, కోటయ్య, రాజేశం లు పాల్గొన్నారు.

## దళితులకు బడ్జెట్లో నిధులు ఎక్కడా..?

### పార్లమెంట్ లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సబ్ కా వికాస్ అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామని హామీ ఇచ్చినప్పటికీ అసలు ఈ బడ్జెట్లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో ఆయన దళితులు జరుగుతున్న అన్యాయాలపై, దళితుల వాటా పై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తుందని, వారి హక్కు అయినా వాటా ఎందుకు వారికి అందడం లేదన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలని, సామాజిక అన్యాయల నుండి రక్షించాలని వివరించారు. కానీ ఈ బడ్జెట్లో సంక్షేమ నిధులు కేటాయింపు కేవలం 1,65,000 కోట్ల రూపాయలు మాత్రమే అని, ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 3.25 శాతాన్ని, కానీ దళితులు దేశ జనాభాలో 16 శాతం ఉన్నారని, వారికి తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారాలకు ప్రత్యేక పన్ను రాయితులు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహాలు అందించాలని డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో దళితుల సమాజంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ జిడిపి లో 30 శాతం ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15 శాతం నిధులు మాత్రమే తిరిగి ఇవ్వడం అన్యాయమని తెలిపారు. బిజెపి ప్రభుత్వం కుంభమేళాకు ప్రత్యేక రైలు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి, శబరిమలై కు ప్రయాణికులకు ప్రత్యేక రైలు సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో బీపీఓ కేంద్రం ఏర్పాటు చేయాలని, చెన్నూరులో టెక్స్ టైల్ పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్టిపిసి, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలని, ధర్మపురి, రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్ గిడ్డంగి సదుపాయాలు అందించాలన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేయాలని కోరారు. తెలంగాణకు ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధులు కేటాయింపులు జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలని ఇదే నిజమైన వికాసం కావాలని స్పష్టం చేశారు.

## ఎల్లంపల్లి ముంపు గ్రామాల వారసుల దరఖాస్తులు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ముంపు గ్రామాలైన గుడిపేట, నన్నూరు, చందనాపూర్ రాపల్లి, కొండపల్లి, కర్ణమామిడి, పడ్తాన్ పల్లి, గుల్లకోట, సూరారం తదితర తొమ్మిది గ్రామాల్లో 18 సంవత్సరాల వయస్సు నిండిన వారసుల దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్ రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలకు ఉన్న మేజర్ డాటర్స్ సంబంధించి ఇప్పటివరకు 1351 దరఖాస్తులు మంచిర్యాల ఆర్డీవో కార్యాలయానికి వచ్చాయని, ఈ దరఖాస్తులను మార్చి 26, 2025 నుండి ఏప్రిల్ 5,2025 వరకు పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్న మేజర్ డాటర్స్ కు ఇదే చివరి అవకాశంగా భావించి, ఇప్పటివరకు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయని వారు ఉన్నట్లయితే మార్చి 26 ,2025 నుండి ఏప్రిల్ 5, 2025 వరకు తమ దరఖాస్తులను మంచిర్యాల ఆర్డీవో కార్యాలయంలో సమర్పించాల్సిందిగా సూచించారు.

## స్వయం ఉపాధి అవకాశాలతో ఆర్థిక పురోగతి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంగా అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం మంగళవారం ప్రకటనలో తెలిపారు. బిసి, ఈబిసి/ ఈడబ్ల్యుఎస్ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించేందుకు ప్రణాళిక ఆమోదించడం జరిగిందని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్లో https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చని, అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరాలు https://tgobmms.cgg.gov.in వెబ్సైట్లో పొందుపర్చడం జరిగిందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఏప్రిల్ 5 లోగా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డివిజి ట్రస్ట్ ద్వారా అంత్యక్రియలకు ఆర్థికసాయం చేసిన యువనేత రామకృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురు గోవింద్ సింగ్ నగర్లో నివసించే జంగు సింగ్(65) అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తనయుడు, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి డివిజి ట్రస్ట్ ద్వారా రూ.5,000ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### సిసి కెమెరాలను ప్రారంభించిన జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొన్నూరు గ్రామ క్రాస్ వద్ద కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఆటోమేటిక్ 5 సీసీ కెమెరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసాంఘీక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని తెలిపారు. పోలీస్ వారు నిరంతరం పెట్రోలింగ్, విషబుల్ పోలీసింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, స్థానిక పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించిన వారిని ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఎస్ఐ శ్రీధర్, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం డెబోజిత్ బౌరా, నాబార్డ్ డిడిఎం అబ్దుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి మురళీమోహన్రావు, టిజిబి ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్-2024 వరకు పంట రుణం క్రింద 1295 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1980 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 460 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 280 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 20 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 2522 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 18 వేల 374 మందికి 156 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 5 వేల 672 స్వయం సహాయక సంఘాలకు గాను 575 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 320 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 43 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్ధన్ పథకం క్రింద 3 లక్షల 34 వేల 52 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 379 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో 2 లక్షల 97 వేల 781 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 702 మందికి లబ్ది చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 181 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం మంజూరైందని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో తక్కువ శాతం వడ్డీతో రుణం మంజూరు చేయడం జరుగుతుందని, అర్హత, అనుభవం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని, పథకం ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చిరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

### భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే



పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రం లోని రాంపూర్ గడ్డ కు చెందిన పిట్ల శ్రీను (32)సోమవారం సాయంత్రం వ్యవసాయ శివారు లో గల ట్రాన్సఫర్ పైన జంపర్ పోయినందున దానికి ఫూజ్ చేసేయడానికి స్థంభం ఎక్కగా అదే సమయం లో అనుకోకుండా లైనమెన్ కరెంటు వేయడంతో విద్యుత్ సరఫరా కావడం వల్ల స్తంభం పైనే కరెంటు షాక్ తో శ్రీను మరణించడం జరిగింది. అయితే భార్య పూజ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తామని ఎస్. ఐ ఆంజనేయులు తెలపడం జరిగింది. అయితే మృతుడు శ్రీను కు ఇద్దరు చిన్న పిల్లలు కలరని అందులో ఒక కూతురు ఒక కొడుకు ఉన్నారని ఎస్. ఐ తెలపడం జరిగింది

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
26-03-2025


# ముస్లింలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

- మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందులు
- దావత్ -ఏ -ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల పరిధిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ -ఏ - ఇఫ్తార్ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సెక్యులర్ పార్టీ అన్నారు. గంగా జమున తెహజీబ్ మన సంస్కృతిలో ఒక భాగం అన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే నాగరాజు ఆకాంక్షించారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఫింగిలి వెంకట్రామి రెడ్డి, టిపిపిపి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు వరుణగంటి అరుణ కుమారి, జక్కుల రజిత, జిల్లా మైనారిటీ నాయకులు మహమ్మద్ చోటే, సయ్యద్ ఇంతియాజ్, హసన్ పర్తి మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, సయ్యద్ జలీల్, మొహమ్మద్ అఫ్జల్, సయ్యద్ సలీం, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్ గ్రామ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తులపై ఆలయ సిబ్బంది పై దాడి చేసిన మహిళపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన రాస్తారోకో చేపట్టిన అర్చకులు, ఆలయ సిబ్బంది**



**ఐనవోలు,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు అర్చక, సిబ్బందిపై భక్తులపై నానా బూతులు తిడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ అర్చక, సిబ్బంది విధులకు ఆటంకాలు కలిగిస్తూ, దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న కొబ్బరి ముక్కలు సేకరించుకొను టెండర్ దారు ఐనవోలు మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన లావణ్య భర్త యాదగిరి పై ఐనవోలు పోలీసులు తగు చర్యలు తీసుకొనుటకు మంగళవారం దేవాలయ అర్చకులు, సిబ్బంది, పిర్యాదు చేసి పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో చేపట్టారు. దేవాలయంలో భక్తులపై దాడులు చేస్తున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆమెను రిమాండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు. దేవాలయ ఆవరణలో దుకాణదారులపై నానా బూతులు తిడుతూ, గొడవలు పడుతున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాలయ ఆవరణంలోని కొబ్బరి ముక్కలు సేకరించుకునే హక్కు లైసెన్స్ వెంటనే రద్దు పరచుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కురవి వీరన్న హుండీ ఆదాయం రూ.41.35 లక్షలు...

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి వారి ఆలయంలో 17 హుండీలలో భక్తులు శ్రీ స్వామివారికి అమ్మవారికి సమర్పించిన కానుకలు 26 -12 -2024 నుండి 24-3-25 వరకు మొక్కుబడులను 25-03-25 రోజున లెక్కింపు చేయడం జరిగింది. శ్రీ వీరభద్రస్వామి హుండీ ఆదాయం రూ.31,37,667లు, శ్రీ భద్రకాళి అమ్మవారి హుండీ ఆదాయం రూ.9,97,378లు, మొత్తం ఆదాయం రూ.41,35,045లు వచ్చినవి. హుండీల నుండి వచ్చిన వెండి, బంగారం సంచిలో కట్టి తిరిగి తేదీ రాసి హుండీ నందు భద్రపరచడమైనది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ నిమిత్తం ఆర్. సునీత పరిశీలకులు, దేవదాయ ధర్మాదాయ శాఖ, మహబూబాద్ విభాగం, ఆలయ కార్యనిర్వాహరణ అధికారి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, శక్రునాయక్, ఉప్పలయ్య, జనార్ధన్ రెడ్డి, సత్యనారాయణ, సంజీవరెడ్డి, లక్ష్మీ శ్రీనివాస సేవా ట్రస్ట్, మహబూబాద్ వారు, ఉమాశంకర్ రావు, శ్రీవారి ట్రస్ట్ మణుగూరు, సభ్యులు సుమారు 280 మంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ముట్టడి విజయవంతం

**నిరసనలో పాల్గొన్న వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**

**న్యూఢిల్లీ,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

ఉద్యోగాలు ఇవ్వండి, యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజు పిలుపు మేరకు మంగళవారం జరిగిన పార్లమెంట్ ముట్టడికి వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు ఆధ్వర్యంలో ఢిల్లీలో



జరిగిన పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి అశ్విన్ రాథోడ్, వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్ రాజు, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్, బర్ల సతీష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం హర్షం

**వర్ధన్నపేట,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**



అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం హర్షం వ్యక్తం చేసింది. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలుకై శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు, వనరులు ఉండటమే సామాజిక న్యాయం అని, సామాజిక న్యాయంలో భాగమే ఎస్సీ వర్గీకరణ అని, ఎస్సీ వర్గీకరణ అమలుకై కృషి చేసిన ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు లకు సహకరించిన అన్ని పార్టీల నాయకులుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, వరంగల్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, కో కన్వీనర్ జంగిలి భాస్కర్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు మంద అమరేందర్, అంబేద్కర్ సంఘం నాయకులు మరుపట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మానుకోట జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక

**రాష్ట్రంలో చరిత్ర సృష్టించనున్న మానుకోట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎలక్షన్**

**జిల్లా వ్యాప్తంగా పోటా - పోటీ ఇరువర్గాలు ప్రచారం**

**రాష్ట్ర వ్యాప్తంగా అధ్యక్ష పదవి పై సర్వత్ర ఆసక్తి**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక తేది:27-03-2025 గురువారం రోజు ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు ఎలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు ఫోటోగ్రాఫర్లు తెలిపారు. ఈ ఎన్నికకు ప్రతి ఫోటోగ్రాఫర్ సభ్యుడు ఐడి కార్డు లేదా మీరు డబ్బులు కట్టిన రసీదు తీసుకొని రాగలరని,సభ్యులకు భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష పదవి రేసులో తోట సుభాష్ - నీలం రమేష్ తమ బృందంతో నామినేషన్ దాఖలు చేశారు. ఇరువురికి ఎన్నికల కమిటీ గుర్తులు నియమించింది.తోట సుభాష్ గుర్తు ఏనుగు బొమ్మ - నీలం రమేష్ గుర్తు ఇల్లు బొమ్మ,ఈ ఇరువురు మహబూబాబాద్ జిల్లాలో అందరికి సుపరిచితులే, మహబూబాబాద్ జిల్లాలో గురువారం నాడు సాలార్ తండా సమీపంలో గల సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల నూతన భవనంలో జరుగు ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సంబంధించి ముఖ్య అతిథులు ఎలక్షన్ ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ హుస్సేన్,ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగమూర్తి సారాధ్యంలో ఎలక్షన్ ఆఫీసర్స్ గా దేశబోయిన రామ్మూర్తి,కల్లూరి నాగేంద్ర చారి,కొలిపాక పుల్లారావు,యం డి నాసర్,పిట్టల చంద్రశేఖర్,ఎలక్షన్స్ నిర్వహించనున్నారు. అనంతరం తేది: 27-03-2025 గురువారం సాయంత్రం 05:00 కు ఓట్లు లెక్కింపు తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మహబూబాబాద్ జిల్లా అంటే ఒక వెన్నుముక రాష్ట్రానికి అటువంటి మహబూబాబాద్ జిల్లాలో అత్యంత రసవత్తరంగా ప్రచారం కొనసాగుతున్న జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక విజయం ఎవరిని వివరించెనుందో వేచి చూడాల్సిందే..

# బీజేపీ మత చాందసవాద రాజకీయాలను మానుకోవాలి

- మార్కెన్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య
- మతం అంటే రాజకీయం కాదు నమ్మకం...విశ్వాసం
- బీజేపీ నాయకులు గుర్తెరిగి మాట్లాడాలి



**వర్ధన్నపేట,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

బీజేపీ మత చాందసవాద రాజకీయాలను మానుకోవాలని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెన్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య హితువు పలికారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, ఐనవోలు దేవస్థానం కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ లు మాట్లాడుతూ బతుకమ్మ పట్టుకున్నడు, బోనాల పండుగలో బోనమెత్తిన నాయకుడు మా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అని, అన్ని మతాచారాలను, మత విశ్వాసాలు గౌరవించే నాయకుడు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ మత విద్వేషాలను రెచ్చగొట్టే కుటిల బుద్ధిని బీజేపీ నాయకులు మానుకోవాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనేది కాంగ్రెస్ పార్టీ నినాదం అని లౌకిక వాదం, బావసారుప్యత కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. గతంలో వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు గుళ్ళు కడితే బిచ్చగాల్లు అవుతారు, బడులు కడితే విద్యావంతులు అవుతారని మాట్లాడిన మాటలను బీజేపీ నాయకులు వక్రీకరించి రాజకీయ రంగును పులుముతున్నారని, శాసనసభ్యులు నాగరాజు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించే విధంగా అంబేద్కర్ ఐడియాలజీలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు అంబేద్కర్ చెప్పినవే నేడు ఈ దేశములో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు స్వేచ్ఛగా జీవిస్తూ ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, పొలిటీషియన్లు అయ్యారు. అవుతున్నారంటే అది అంబేద్కర్ చలవే అని గుర్తు చేశారు. బీజేపీ నేతల్లా నిత్యం మతం, భజనలు చేసుకుంటూ పోతే మా వర్గాలకు ఈ దేశంలో జీవించే స్థానమే లేదని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ను జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్లో న్యాయశాఖ మంత్రి ని చేసి గౌరవించిందని తెలిపారు. బీజేపీ గుళ్ళు, గోపురాలు, భజనలు, కీర్తనలు నమ్ముకుంటు, చేసుకుంటూ పోతే ఎస్సీ, ఎస్టీ లు వంద సంవత్సరాల క్రితం ఎలా ఉన్నామో, నేటి వరకు అలానే ఉండే వాళ్ళమని అన్నారు. నేడు ఈ దేశంలో బీజేపీ పార్టీ మతం పేరుతో రాజకీయం చేయకుండా, లౌకిక ప్రజాస్వామ్యలోకి రండి 135 సంవత్సరాల నుండి మొదులుకొని నేటి వరకు ఈ దేశంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిమ్న, అణగారిన వర్గాల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తూ వస్తుంది. నేడు కూడా కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై బిమ్, జై సంవిధాన్ నినాదంతో బ్రహ్మాండంగా ముందుకు వెళుతున్నామని, భవిష్యత్ ఎన్నికలలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో తెలుస్తోందని,గురవింద గింజ లాగా మాటలు మాట్లాడి మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
26-03-2025




# అయ్యర్ అదరహో..



## టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ గెలుపు

### ఛేదనలో సాయి, బట్లర్ పోరాటం వృథా

### పంజాబ్ 243/5, గుజరాత్ 232/5

అహ్మదాబాద్
పరుగుల వరద పారిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ పైచేయి సాధించింది. మంగళవారం అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ 11 పరుగుల తేడాతో గెలుపొందింది. 244 పరుగుల ఛేదనలో ఓపెనర్ సాయి సుదర్శన్ (74, 41 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లు), జోశ్ బట్లర్ (54, 33 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), రూథర్‌ఫర్డ్ (46, 28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరిసినా టైటాన్స్ 232 పరుగులే చేసింది. ఓ దశలో టైటాన్స్ గెలుపు దిశగా సాగుతుండగా.. పేసర్ విజయ్‌కుమార్ వైశాక్ 12 బంతుల్లో 10 పరుగులే ఇచ్చి మ్యాచ్ గతిని మార్చాడు. అంతకుముందు, శ్రేయస్ అయ్యర్ (97 నాటౌట్, 42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్స్‌లు), ప్రియాన్ష్ ఆర్య (47, 23 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), శశాంక్ సింగ్ (44 నాటౌట్, 16 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో దంచికొట్టారు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 243 పరుగుల భారీ స్కోరు చేసింది.

**దంచికొట్టారు :**

టాస్ నెగ్గిన గుజరాత్ టైటాన్స్ సొంతగడ్డపై తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ప్రభుసిమ్రన్ సింగ్ (5) నిరాశపరిచినా.. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (97 నాటౌట్)తో కలిసి మరో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (47) ఎదురుదాడి చేశాడు. రెండు సిక్సర్లు, ఏడు ఫోర్లతో మెరిసిన ప్రియాన్ష్ పవర్‌ప్లేలో పరుగులు రాబట్టాడు. ఆరు ఓవర్లలో 73/1తో నిలిచిన పంజాబ్ మిడిల్ ఓవర్లలోనే అసలైన విశ్వరూపం చూపించింది.

**శ్రేయస్ అయ్యర్ షో :**

అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (16), గ్లెన్ మాక్స్‌వెల్ (0) విఫలమైనా..ఓ ఎండ్‌లో నిలబడిన అయ్యర్ 27 బంతుల్లోనే మూడు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో అర్ధ సెంచరీ సాధించాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్ శశాంక్ సింగ్ (44 నాటౌట్) సైతం జతకలవటంతో పంజాబ్ కింగ్స్ స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. 9.1 ఓవర్లలో 100 పరుగులు చేసిన పంజాబ్ కింగ్స్.. 200 పరుగుల మార్క్‌ను 17.4 ఓవర్లలోనే దాటేసింది. శ్రేయస్ అయ్యర్ మరో రెండు ఫోర్లు, ఐదు సిక్సర్లతో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. శశాంక్ సింగ్ సైతం ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుపడ్డాడు. మహ్మద్ సిరాజ్ వేసిన ఆఖరు ఓవర్లో శశాంక్ సింగ్ 23 పరుగులు పిండుకున్నాడు. ఆఖరు ఓవర్లో స్ట్రయిక్ రాకపోవటంతో అయ్యర్ సెంచరీ చేజార్చుకున్నాడు.

# రైతుల ఖాతాల్లో రూ.500కోట్లు

- మంగళవారం ఒకరోజే రూ. 200కోట్లు
- జమ రెండు రోజుల్లో మరో రూ. 300కోట్లు
- ఇప్పటి వరకు 24.74లక్షల మందికి లబ్ధి



హైదరాబాద్ : రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 3 ఎకరాల నుండి 4 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా నిధులు రూ. 500 కోట్లు విడుదల చేసింది. మంగళవారం ఒక్కరోజే రూ. 200 కోట్లు రైతుల ఖతాల్లో జమచేసింది. మరో రెండు రోజుల్లో నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా పూర్తి చేయనుంది. ఆ తర్వాత 4 నుంచి 5 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 54 లక్షల 74 వేల రైతులకు రూ. 4,666.57 కోట్లు రైతు భరో సా నిధులు విడుదల చేసింది.

# రైతు ఉత్పత్తుల మేళా ప్రారంభోత్సవంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా



**వరంగల్,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**

భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, ఎస్ఎఫ్ఏసి సహకారంతో వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారు సంఘాల నేతృత్వంలో వరంగల్ రంగశాయిపేట నక్కలపల్లి రహదారిలోని జి.ఎం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం నుండి 27వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తుల మేళ, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్య శారద దేవి లు కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, సీఈఓ అలుగునూరి వెంకటయ్య పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఉత్పత్తి చేసిన గృహ, వంటగది అవసరాలు, ఆరోగ్యకర అల్పాహారాలు, అందం, ఆరోగ్య సంరక్షణ ఇలా మరెన్నో సహజ సిద్దమైన మేలైన ఉత్పత్తులను ఆసక్తి వున్న ప్రజలు కొనుగోలు చేయుటకు, రైతు యొక్క ఉత్పాదకతను పెంచటానికి, ఉ త్పత్తులకు మార్కెట్ అనుసంధానాల ద్వారా అధిక రాబడి, ఆదాయంను పెంపొందించుటకు కొత్త ఎఫ్.పి.ఓ లు ఏర్పడిన సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల వరకు ఎఫ్.పి.ఓ ల నిర్వహణ, ఉత్పత్తి ప్రాసెసింగ్, విలువ, మార్కెట్ లింకేజీలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ఇలా మొదలైన అంశాలలో మద్దతు అందిస్తామని పైన తెలిపిన 25 నుండి 27 వ తేదీలలో 42 స్టాల్స్ ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు మావోయిస్టులు హతం

### మృతుల్లో అగ్రనేత సుధాకర్, అలియాస్ సుధీర్

దుమ్ముగూడెం: ఛత్తీస్‌గఢ్ రా ష్ట్రం, బీజాపూర్, దంతెవాడ జిల్లా ల సరిహద్దు ల్లో మంగళవారం ఉదయం ఎన్‌కౌంటర్ చో టు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టుల హతమయ్యారు. మృతుల్లో మా వోయిస్టుల సౌత్ జోన్ సెంట్రల్ కమిటీ సభ్యు డు (ఎస్‌జడ్‌సిఎం), మా వోల అగ్రనేత అంకేసరపు సారయ్య అలియాస్ సుధాకర్ అలియాస్ సుధీర్ అలియా స్ అలియాస్ సోన్నాయి అలియాస్ మురళి (58)కూఏడా ఉన్నారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాలోని తర్లపల్లికి చెందిన సుధాకర్‌పై రూ.25 లక్షల రివార్డు ఉంది. నిఘా వర్గాల పక్కా స మాచారం మేరకు ఇంద్రావతి నది తీరాన భా రీ సంఖ్యలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో రెండు జిల్లాలకు చెందిన సిఆర్‌పిఎఫ్, డిఆర్‌జి సంయుక్త బలగాలు 500 మందితో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో భద్రతా కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ సందర్భంగా మావోల మృతదేహాలతో పాటు ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్స్, భారీఎత్తున పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎదురుకాల్పులు జరిగిన ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని దంతెవాడ ఎస్పి గౌరవ్ రాయ్, ఏఎస్పి ఆర్‌కె బర్మాన్ తెలిపారు. సెర్చింగ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం చనిపోయిన మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు ప్రక్రియ చేపడతామని డిఐజి కమ్లోచన్ కశ్యప్ తెలిపారు. ఇదిలావుండగా, ఈ నెల 20న భారీ ఎన్‌కౌంటర్‌లో బీజాపూర్ కాంకేర్ జిల్లాలోని 30 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఇప్పటివరకు చోటుచేసుకున్న పలు



ఎన్‌కౌంటర్లలో 90 మందికి పైగా నక్సల్స్ మృతి చెందారు.

# ‘నాకే వినబుద్ధికావట్లేదు’ స్పీకర్ అనడం బాధాకరం

(మొదటి పేజీ తరువాయి)..



బాధాకరం. స్త్రీ, శిశు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై మాట్లాడుతానని ముందే సమయం అడిగాను. అవకాశం కోసం ఉదయం నుంచి వేచియున్నా. రాత్రి 8 గంటల సమయంలో మాట్లాడే అవకాశమిచ్చి రెండు నిమిషాల్లో పూర్తి చేయాలన్నారు. నేను మాట్లాడుతుంటే.. ”నాకే వినబుద్ధి అవ్వడం లేదు. మీరు ఎలా వింటున్నారు” అని మీరు అన్నారు. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదు. వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు నా దృష్టికి తీసుకొచ్చారు. నేనెప్పుడూ ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. నేనేం తప్పు మాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. ఒక మహిళగా, మాజీ మంత్రిగా, సీనియర్ సభ్యురాలిగా ఎక్కడ కూడా అన్‌పార్లమెంటరీ భాష వాడలేదు. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలనీ, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు పదేపదే చెబుతున్నాను. ఒకరికి చెప్పగలిగే స్థాయిలో ఉన్న నాపై మీరు అలా మాట్లాడటం బాధ కలిగించింది. ఆ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉప సంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారు. అయినప్పటికీ నిలుచుని మౌనంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదు. ఇది సభా సంప్రదాయాలకు మంచిది కాదు’ అని సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ‘మహిళలంటే తనకు ఎనలేని గౌరవం. నాకూ 8 మంది అక్కాచెల్లెళ్లు ఉన్నారు. మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి అలా అన్నానని మీరు అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ చేస్తున్నారు. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా? అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను. రికార్డుల నుంచి తొలగిస్తాం’ అని చెప్పడంతో కథ ప్రశాంతంగా ముగిసింది. బీఆర్ఎస్ సభ్యులు దీనిపై ఏదో మాట్లాడబోతుండగా..’దీన్ని వదిలేయండి..పద్దులపై చర్చలో పాల్గొనండి’ అని స్పీకర్ సూచించారు.

# కేబినెట్ విస్తరణ.. 3న ముహూర్తం!

(మొదటి పేజీ తరువాయి)..



అంచనా వేసింది. మనస్పర్థలు, గ్రూపు రాజకీయాలు కొనసాగితే అది అంతిమంగా పార్టీకే నష్టం చేకూరుస్తుందనే అంచనాకు హైకమాండ్ వచ్చినట్టు హస్తం పార్టీ నేతలు తెలిపారు. మరోవైపు ఆశావహులు, సీనియర్ నేతల అనుయాయులను ఇబ్బంది పెట్టకుండా ఆరింటిలో నాలుగు ఖాళీలను భర్తీ చేసి, మిగతా రెండింటిని వదిలేస్తే%ఔ%నాయకులందర్నీ సంతృప్తి పరచొచ్చనే అభిప్రాయానికి ఏఐసీసీ వచ్చిందని వారు తెలిపారు. అందులో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన ఓ మైనార్టీ నేతకు క్యాబినెట్‌లో చోటు కల్పించేందుకు నిర్ణయించినట్టు సమాచారం. ఇలా చేస్తే ఏమైనా ఇబ్బందులొస్తాయని భావిస్తే%ఔ% రెడ్డి సామాజిక వర్గానికి రెండు (కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ నేత సుదర్శన్‌రెడ్డి లేదా మల్‌రెడ్డి రంగారెడ్డి) బీసీలకు మరో రెండు (వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్ లేదా బీర్ల ఐలయ్య) మంత్రి పదవులను కేటాయించేందుకు నేతలు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఎక్కువ మంది మొదటి ప్రతిపాదనకే అంగీకరించారు. ఈ క్రమంలో ఏప్రిల్ మూడున లేదా అదే నెల మొదటి వారంలో జరిగే మంత్రివర్గ విస్తరణ సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది. మొత్తం మీద క్యాబినెట్‌కు సంబంధించి 15 నెలల సుదీర్ఘ ఉత్కంఠతకు తెరపడే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి.

# నిర్ణయం స్పీకర్‌దే

(మొదటి పేజీ తరువాయి)..

వారాలలో సమాధానం ఇవ్వాలని ఫిబ్రవరి 13న స్పీకర్ నోటీసులు ఇచ్చారని గుర్తు చేసారు. ఆ గడువు కూడా పూర్తి అయింది కానీ, ఆ నోటీసులు ఎటు వెళ్లాయో తెలియదని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. మేము ఫిర్యాదు చేసి ఏడాది గడిచినా స్పీకర్ ఇంతవరకు షెడ్యూల్ చేయలేదని వాపోయారు. ఈ క్రమంలో జడ్జి జస్టిస్ గవాయ్ స్పందిస్తూ, పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా? అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యవహారాల్లో రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని అన్నారు. అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలమని ప్రశ్నించింది. అనంతరం పిటిషనర్ల వాదనలు ముగియడంతో విచారణను సుప్రీంకోర్టు ఏప్రిల్ 2 వ తేదికి వాయిదా వేసినట్టు ప్రకటించింది.


# నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## వర్ధన్నపేట ఎస్ఐ భూక్యా చందర్

### ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు

**వర్ధన్నపేట,25మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:**





వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఎస్.హెచ్.ఓ భూక్యా చందర్ హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం వర్ధన్న పేట పట్టణంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పోలీసులు ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్ఐ చందర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనర్, జనగామ డీసీపీ, వర్ధన్నపేట ఏసిపి ల ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై వెళ్తున్న పలు వాహనాలను తనిఖీ చేసినట్లుగా స్పష్టం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు నిబంధనలను అతి క్రమిస్తున్న వవాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు వెళ్లడం, మద్యం సేవించి వాహనాలు నడపడం లాంటి వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓవర్ లోడుతో లారీలు వెళ్లడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు హైవేపై ప్రయాణిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ మెరుగు రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066